H 45 స్థాపితం 1925

సంపుటం 12 సంచిక 50

రిజిస్టర్ నం H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

21-2-1959 హైదరాబాద్ శనివారము

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

అధికాహారోత్పత్తి ఉద్యమ ఋణాలు

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 20

1958 ఏప్రిల్ 1 నుండి అధికాహారోత్పత్తి ఉద్యమంకింద కేంద్ర ఆహార మంత్రాంగంచే రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు స్వాల్పకాలిక ఋణాలు రు. 9318 64 లక్షల మేరకు ఇవ్వబడినవి 1959 ఫిబ్రవరి 18 వరకు ఏడు రాష్ట్రాలకు నాలుగు కేంద్ర పరిపాలిత ప్రాంతాలకు ఈ పద్దు కింద 1958-59లో రేటాయింపబడిన రు 1164 లక్షల నుండి ఈ ఋణాలు ఇవ్వబడినవి

ఇందు రాష్ట్రాలకు రు. 802 20 లక్షలు కేంద్ర పరిపాలిత ప్రాంతాలకు రు 81 44 లభించినవి.

పారిశ్రామికంగా దక్షిణాది అభివృద్ధి

హైదరాబాద్, ఫిబ్రవరి 20

దక్షిణ భారత వాణిజ్య సంఘాల ప్రాంతీయ మండలి సర్వసభ్య సమావేశం మూడవ పంచవర్ష ప్రణాళికపై నేడు ఆమోదించిన తీర్మానంలో వెనుకబడివున్న దక్షిణ భారతమును పారిశ్రామికంగా అభివృద్ధి పరచుటకు మూడవ పంచవర్ష ప్రణాళికలో తగు అవకాశాలు కల్పించాలని కోరినది యంత్రాల నిర్మాణ కర్మాగారాన్ని ఇతర భారీతరహా పరిశ్రమలను దక్షిణభారతంలో నెలకొల్పాలని ఈతీర్మానంలో ప్లానింగ్ కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించినది.

అదనపు పన్నులు లేకుండా రాష్ట్రప్రభుత్వ 1959-60 బడ్జెట్

మొత్తంమీద 37.97 మిగులు తేలగలదని ఆర్థికమంత్రిఅంచనా

పేకమిటీ సిఫారసుల అమలుకై రు. 3కోట్ల కేటాయింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 20

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 1959-60 బడ్జెటులో 37 లక్షల రూపాయల రెవెన్యూ కొరత లెక్క కట్టబడింది ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శాసనసభలో యీ సాయంత్రం ప్రవేశపెట్టిన బడ్జెటు ప్రకారం రెవెన్యూ ఆదాయం 71 29 కోట్లు. ఖర్చు 71 66 కోట్లు.

బడ్జెటులో క్రొత్త పన్నులకై ఏమీ ప్రతిపాదనలు లేవు. కాని రెండుదినాల క్రితం అసెంబ్లీలో ఆమోదించబడిన పబ్లిక్ కారియర్ వాహనాల బిల్లులోని పన్నుల రేటు మార్చిడిద్వారా అదనంగా మరో 75 లక్షలు ఆదాయం రాగలదనీ కాగా మొత్తంమీద 1959-60 రాష్ట్ర బడ్జెటులో 37 97 లక్షల మిగులు ఉండవచ్చుననీ అంచనా వేయబడింది.

సవరించబడిన 1958-59 బడ్జెటు అంచనాల ప్రకారం ఆదాయం 68 28 కోట్లు. ఖర్చు 64 79 కోట్లు ఉంది కాగా సవరించబడిన అంచనాల వల్ల 1958-59 లో 79 లక్షల మిగులు 3 44 కోట్ల మిగులుకు తేలింది.

1959-60 బడ్జెటులో ప్రణాళికాగతమైన నిర్మాణాలకుగాను వ్యయం 24 91 కోట్లు తదితర నిర్మాణాల వ్యయం 3 89 కోట్లు చూపబడింది కేంద్ర ప్రభుత్వంనుండి సహాయకాలు రుణం గా లభించే 20.19 కోట్లు, చిన్న మొత్తాల పొదుపు, బహిరంగ మార్కెట్ ఋణాలద్వారా లభించే పదికోట్లు ఆదాయం పద్దుకింద చూపబడింది.

పేకమిటీ సిఫార్సుల ప్రకారం ప్రభుత్వోద్యోగుల కొత్త జీతాల స్కేళ్ళ అమలుకై బడ్జెటులో 3 కోట్ల ఖర్చు లెక్క కట్టినట్లు ఆర్థిక మంత్రి చెప్పారు

ప్రభుత్వం గత యేడాది ఏర్పాటు చేసిన ఎకానమీ కమిటీ సిఫార్సుల్ని అమలు జరిపిన కారణంగా శాశ్వతంగా ఏటా 88 70 లక్షల ఖర్చు తగ్గుతున్నట్లుకూడా శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు ఇంకా ఎకానమీ కమిటీ పనిపూర్తి కాలేదు; త్వరలో పూర్తి కాగలదని ఆశింపబడుతున్నది. తగినంత పర్యేసుఉన్న వారి చెవ్వరినీ ఎకానమీ కమిటీ సిఫారసుల వల్ల తొలగించి మెంటుకు గురి చెయ్యకుండా జాగ్రత్త తీసుకోబడిందని ఆయన అన్నారు. పేకమిటీకి, ఎకానమీ కమిటీకూడా రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షులు.

కరవుభృతిలో కావింపబడిన అడ్‌హాక్ పెంపుదల రు 6 లు పి-డబ్ల్యు-డి లోని వర్క్-చార్జ్‌డ్ శాఖలకు ఇతర పాక్షత్వ శాఖల్లోని వారికి అనువర్తింప చేయాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు.

సువిశాలమైన స్టేడియం, ఒక జాతీయ నాటకశాల నిర్మించడానికి ప్రభుత్వం తలపెట్టిందని క్రీడల అభివృద్ధికి క్రీడాకౌన్సిల్ ఏర్పాటు చేయబడిందనీ ఆయన ప్రస్తావించారు

బడ్జెట్ సంగ్రహ స్వరూపం ఇది: ఆదాయం అంచనా- రు. 7129 27 లక్షలు, ఖర్చు అంచనా- రు 7166 30 లక్షలు కాగా లోటు-రు 37 03 లక్షలు

ఈ బడ్జెటులో రాష్ట్రంలో ఏర్పాటు చేసే పెట్రోలైజరు ఫ్యాక్టరీ కోసం ఖర్చు 25 కోట్లు అంచనా) లాంఛన ప్రాయంగా 25 లక్షలు కేటాయించడం జరిగింది

ఈ ఫ్యాక్టరీ ఖర్చులో సగం విదేశీ ద్రవ్య మారకం ఉంటుందనీ మిగిలిన ద్రవ్యం రాష్ట్ర రిజర్వు నిధులనుండి భారత పారిశ్రామిక ఆర్థిక కార్పొరేషన్‌ముఖ్య వ్యవసాయదారుల బాటా మూలధనం సేకరణనుండి తేలిగ్గానే సాధించవచ్చునని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు పత్రికలని ఎరువులు కాదితే ఆహారోత్పత్తి అధికం కాగలదని ఆర్థికమంత్రి పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాలకై ప్రత్యేకముగా వైద్య సౌకర్యాల విస్తరణకు శ్రద్ధ తీసుకొనబడుచున్నది- ప్రభుత్వం పైవాన్స్ కమిషన్ రిపోర్టును అనుసరించి పేటా జ్వరనివారణ చర్యలకుగాను రు 75 లక్షలు కేటాయించుచున్నది

హైద్రాబాదు రాష్ట్రపు పెట్టుబళ్ళలో తెలంగాణా వాటాక్రింద ఆంధ్రప్రదేశ్‌కు ప్రాప్తించిన "గిల్ట్-ఎడ్జ్‌డ్" సెక్యూరిటీలు, ఇతర సెక్యూరిటీలు మరొకందుకు దేనికీ వినియోగంచేయబడలేదు అని పత్రాలుగానే వున్నాయి వాటినన్నేమ్మని, ఆ వచ్చినదానిని తెలంగాణా అభివృద్ధికి వినియోగించాలని ప్రభుత్వం ఒకప్పుడుభావించింది తెలంగాణా డబ్బు తెలంగాణా అభివృద్ధికి వినియోగించబడుతుందని వాకుపూర్వమున్న ఆర్థిక మంత్రి మాటఇచ్చాడు అదే నేను పునరుద్ఘాటిస్తున్నాను.

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలు ఆర్థికంగా ఏకీకృతం చేయబడినా వీని లెక్కలు వేర్వేరు ఉంచబడుచున్నవి. పరిపాలన యొక్క అన్ని రంగాల్లోను ఉభయ ప్రాంతముల నివాసులు శాసనముల ఏకీకృతం చేయుటకు కృషిజరుగుచున్నది పూర్వ హైదరాబాద్ రాష్ట్ర ఉద్యోగులకు భారత ప్రభుత్వ పలహారాలు అనుసరించి తగు రక్షణ ఇవ్వబడుచున్నది

తెలంగాణా ప్రాంతంలో నిర్బంధ ప్రాథమిక విద్య అమలుకు ప్రభుత్వం అలోచిస్తున్నది.

రాష్ట్ర శాసనమండలిలో గూడా నేడు ఆర్థిక మంత్రి ఈ బడ్జెటును ప్రతిపాదించారు 'ఆంధ్ర పత్రిక' సంపాదకుడు ఎన్. నరోత్తమ ప్రసాద్ శాసన మండలి సభ్యునిగా నేడు ప్రమాణ స్వీకారాన్ని చేశారు.

శాసనసభలో నేడు ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రతిపాదించేసమయానికి ప్రేక్షకుల గ్యాలరీలు క్రిక్కిరిసి పోయాయి. బ్రహ్మానందరెడ్డి తన ప్రసంగాన్ని రెండు గంటల కాలంలో తెలుగులో పూర్తి చేశారు- శాసనసభ ఫిబ్రవరి 24 వ సమావేశమై బడ్జెటుపైచర్చను ప్రారంభింపగల్గుదు.

క్రొత్త బడ్జెటుపై భిన్నాభిప్రాయాలు

పన్నుల భారం బడ్జెటులోగాక ముందుగానో ఆ తర్వాతనో పెంచబడుతున్నదని విమర్శ

హైదరాబాద్, ఫిబ్ర 20

పి. డబ్ల్యు. డి.లో పని అప్పగించబడే విభాగపు కార్మికులకు కరువుభత్యంలో శాశ్వతంగా రు 6 పెంచడం మినహా పేర్కొనదగిన విశేషాంశం క్రొత్తబడ్జెటులో ఏమీలేదని రాష్ట్ర శాసనసభ ప్రతిపక్షనాయకుడు శ్రీ కావినారాయణరెడ్డి వ్యాఖ్యానించారు.

1959-60 బడ్జెటులో ప్రోత్సాహకరమైన అంశం ఏమీ లేదని ఆర్థిక మంత్రి తమ బడ్జెట్ ప్రసంగంలో అధికంగా నేడు చర్చింపబడే భూసంస్కరణల సమస్యను ప్రస్తావించలేదని అందుకు తమవిచారాన్ని వ్యక్తంచేశారు బడ్జెటులో చూపబడిన కొద్ది మిగులు ఊహామాత్రమైనది- ఈ బడ్జెటులో క్రొత్త పన్నులు ఏమీ లేకపోయినా బడ్జెటుకు ముందుగానో ఆ తర్వాతనో పన్నుల పెంచే ప్రతిపాదనలు శాసనసభ ముందుకు తేవడం జరుగుచున్నదని అన్నారు వీరు-

డెమాక్రాటిక్ పార్టీ నాయకుడు ఈ బడ్జెటు అతి సాధారణంగా ఉన్నదన్నారు- ఎరువుల ఫ్యాక్టరీ ప్రతిపాదన అ[illegible]రారు- బడ్జెటులో దీని వివరాలు ఇవ్వబడలేదనినిమర్శించారు- భూసంస్కరణలపై అనంతరామన్ కమిటి సిఫారసులు పెద్దమార్పులు తెచ్చేఉన్నాయన్నారు-

సోషలిస్టు పార్టీ నాయకుడు పి-వరసింగరావు ఈబడ్జెటు శ్రీ కాకాలం తెలంగాణాలాంటి వెనుకబడిన జిల్లాలకు నిరుత్సాహకరంగాఉన్నదనిఇందు పోచంపాడు వంశధారా ప్రాజెక్టులకు అవకాశం కల్పించబడనందుకు విచారాన్ని వ్యక్తంచేశారు- అనంతరామన్ కమిటిసిఫారసులు రైతులకైఖర్చాన్ని పెంచగలవే మోనన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు-

స్వతంత్రుల గ్రూపు నాయకుడు నాదిలాల్ గోపాలకృష్ణయ్య ప్రణాళికా ఖర్చులకై నిర్ణయించబడిన గరిష్ఠ ఖర్చులు పాధ్యం కాగలవా అంత మొత్తం సేకరింపబడగలదాఅన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు ఎరువుల ఫ్యాక్టరీ ప్రభుత్వం నయినేటు విభాగానికిబదులు పబ్లిక్ విభాగంలో చేర్చితే బాగుండేదని అభిప్రాయపడినారు- రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికై తగు ప్రతిపాదనలు ఇందులోనీ చేయబడలేదని ప్రభుత్వం భూసంస్కరణలగూర్చి అనుసరించనున్న విధానం అశాజనకంగా లేదని అన్నారు. జి లచ్చన్న వంశధారా ప్రాజెక్టునుగూర్చి ఎట్టి కార్యక్రమం ఇందు ఇవ్వబడనందుకు విమర్శించారు-ప్రభుత్వం పేకమిటీ సిఫారసుల అమలుకు రు- 4 కోట్లు కావాలని కోటుతఅంచనావేసినావాఅనిఇప్పుడు రు-3కోట్లకు దిగజారడం ఆశ్చర్యకరమన్నారు- వెనుకబడిన తరగతులకు పెద్దూళ్లు కులాలవారికి ప్రభుత్వం ఇప్పటి సౌకర్యాల కొనసాగించాలని కోరారు-

శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు మఖ్దూమ్ మొహియొద్దీన్ 1959-60 బడ్జెటుపై వ్యాఖ్యానిస్తూ ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి తగు ప్రాముఖ్యాన్ని ఇవ్వలేదన్నారు-ఎస్-టి-ఎ-లు ఉపాధ్యాయులలో ప్రవలిన అసంతృప్తిని తొలగించుటకు గూడా ఎట్టిచర్యల తీసుకొనలేదని ప్రభుత్వం రోడ్ ట్రాన్స్‌పోర్టు జాతీయీకరణ తర్వాత నూరుబస్సుల చేర్చినా పనినాకని పెంచలేదని అభిప్రాయపడినారు-

నాగార్జునసాగర్ ప్రాజెక్టు

కుడిగట్టుకాలువనిమిత్తం మూడు సొరంగాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

పదకొండు వేల క్యూసెక్కుల పరిమాణంగలది ఒకటి, పదివేల క్యూసెక్కుల పరిమాణం గలవి రెండూ, మొత్తం మూడు సొరంగాలు నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడిగట్టుకాలువ నిమిత్తం నిర్మించబడగలవనీ, వీటినిమిత్తం 1.46 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడిందనీ ఇరిగేషను, విద్యుచ్ఛక్తి శాఖ ఉపమంత్రి శ్రీ రైసుద్దీన్ హోతీ లోకసభలో శ్రీ ఫాగిరెడ్డి శ్రీ రామంగార్లు అడిగిన ఒక ప్రశ్నకుజవాబుగా లిఖితపూర్వకంగా తెలియజేశారు.

1954లో ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాలు అందజేసిన - సంయుక్త నివేదికలో 21వేల క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అవకాశం కల్పించినప్పటికి 1955లో యిండియా ప్రభుత్వం ప్రణాళికలో చేర్చేనిమిత్తం, ఆమోదించినప్పుడు పదకొండువేల క్యూసెక్కుల ప్రవాహానికి మాత్రమే అవకాశం కల్పించిందనీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటినుంచి నేటివరకూ కాలువ పరిమాణాన్ని పెంపు చేయాలని సూచించలేదని కూడ ఆయన తెలియపర్చారు

ఇండియాలో సమష్టి వ్యవసాయం

ఏ మాత్రం ఫలప్రదంకాబోదని హిందూమహాసభ అధ్యక్షుని ప్రకటన

బనారస్, ఫిబ్ర 20

భూసంస్కరణలపై నాగపూరు కాంగ్రెస్ తీర్మానం పెక్కులోపాలతో కూడుకొనివుండటమేకాక ఆచరణ యోగ్యం కాదని అఖిలభారత హిందూ మహాసభ 44 వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ప్రొఫెసర్ రామ్ సింగ్ ఉద్ఘాటించారు-

హిందూ మహాసభ అధ్యక్షులు ఈ తీర్మానం అందరి ఆమోదంతో ప్రజాస్వామిక పద్ధతులపైసహకార వ్యవసాయాన్ని అమలులోకి తేవలుస్తున్నదని పైచారస్యాలలోవలె బలవంతం పద్ధతులలోగాక అమెరికాలోవలె శాస్త్రీయాంత్రిక వ్యవసాయ పద్ధతులలోగాక మనదేశంలో ఈ సహకార వ్యవసాయాన్ని ప్రభుత్వం అమలుపరచ దలుస్తుండటంపొసగదన్నారు అటు అమెరికా లేక ఇటు రష్యా పైచారవలె కాక మధ్యస్థమైన ఈ విధానం అధికార ఒత్తిడి లేక శాసన బద్ధీకరణ చేయనిది ఎలాసఫలంకాగలదని ప్రశ్నించారు-

గ్రామాలలోని ఏరైతూ ఈవిధానప్రయోగానికి మనసారా ఒప్పుకోడు తనభూమి ఎంతకొద్దిగాఉన్నా తన హక్కు భుక్తంలో ఉంచుకొన గోరుతాడు, కానిభారతీయరైతు ఈకొత్త వ్యవసాయ ప్రయోజనానికి ఒప్పుకొనబోడనిఅభిప్రాయపడినారు రామ్‌సింగ్

డెమాక్రటిక్ పార్టీలో ముగ్గురు మండలి సభ్యుల చేరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 20

మరో ముగ్గురితో శాసనమండలిలోని కాంగ్రెసునుండి వైదొలగి డెమాక్రటిక్‌పార్టీలో చేరుతున్నట్లు నేడు మండలి అధ్యక్షునికి వరకు రామనాయుడు తెలిపారు. శాసనమండలిలో ఇతని మార్గాన్ని అనుసరించిన మిగతా ముగ్గురు సభ్యులు తి- వి- అప్పారావు, టి- రామవరాజ్, వి- సుబ్బారావు

ప్రజాపార్టీ ఎం. ఎల్. ఎ. లు

లెక్చిస్లేచర్ కాంగ్రెస్ పార్టీనుండి వైదొలగుట

హైదరాబాద్, ఫిబ్ర 20

రాష్ట్ర శాసనసభ కాంగ్రెసుపార్టీనుండి డాక్టరు ఎ-వి- వాగీశ్వరరావు ఎస్-కె.వి- కృష్ణాచారం వైదొలగి ప్రజాపార్టీసభ్యులుగా ప్రతిపక్ష స్థానాలలో కూర్చున నిర్ణయించుకొన్నారు. స్పీకర్ కాళేశ్వరరావు నేడు అసెంబ్లీలో ఈ విషయాన్ని వెల్లడించారు.

జీవ్ ప్రమాదంలో గాయాలు

హనిక్ ఫిబ్ర 20

పెద్యూల్డు కులములు మరియు తెగల కమిషనర్ శ్రీ కాంత్ జీవ్‌లో మాలెగామ్‌కు వెళ్ళుచుండగా జీవ్ ప్రమాదానికి లోనయినందున ఆతనికి గాయాలు తగిలాయి-

జాతీయ గ్రామీణ ఉన్నత విద్యాసంస్థ

స్థాయీ సంఘం సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్ర 20

జాతీయ గ్రామీణ ఉన్నత విద్యా సంస్థ స్థాయీసంఘ సమావేశం యీనెల 17, 18 తేదీలలో యిక్కడ జరిగింది. కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె.ఎల్ శ్రీమాలీ అధ్యక్షత వహించారు.

చర్చల తొలిదశలో డాక్టర్ శ్రీ మాలి తన అభిప్రాయాలను వెలిబుచ్చుతూ గ్రామీణ విద్యా సంస్థలను విస్తృతపరిచే ముందూ లేదా క్రొత్త తరగతులను ప్రవేశపెట్టే ముందూ ఆ సంస్థలు యింతవరకూ సాధించిన అభివృద్ధిని సమీక్షించి ఎంతవరకూ చాటి లక్ష్యం సిద్ధించిందో తెలుసుకోవడం అవసరమని అన్నారు

గ్రామీణ విద్యాసంస్థలన్నింటికీ ఒకే విధంగా రుసుములను వసూలు చేయడం వీలుపడదని స్థాయీ సంఘం నిర్ణయించింది

గ్రామీణ విద్యా సంస్థల స్టయిపెండుల పథకాన్ని కొద్ది సవరణలతో యీ స్థాయీ సంఘం ఆమోదించింది.

ఈ సమావేశానికి శ్రీ కె. డి. సయ్యిద్దీన్, కేంద్ర వ్యవసాయ మంత్రి జాన్ పి.ఎస్. దేశముఖ్, అమెరికా సాంకేతిక సహాయ సంస్థ ప్రతినిధి డాక్టర్ డబ్ల్యు ఆర్ రఫ్నర్, ఫోర్డుఫౌండేషన్ సంస్థ ప్రతినిధి డాక్టర్ ఎస్. ఎస్ స్మిగర్, శ్రీ ఎస్ కె రావ్ లు ప్రత్యేకాహ్వానంపై హాజరయ్యారు.

'శ్రీనంబూద్రిపాద్ సభా హక్కుల నేరానికి పాల్పడ లేదు'

లోకసభ ప్రివిలేజెస్ కమిటీ నివేదిక

న్యూఢిల్లీ ఫిబ్రవరి 20

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ గత సెప్టెంబరులో కేంద్ర హోంమంత్రికి పంపిన టెలిగ్రాం ద్వారా పార్లమెంటు సభ్యులెవ్వరినీ దూషించినట్లు కాలేదని లోకసభ హక్కుల కమిటీ నేడు అభిప్రాయం వెల్లడించింది.

హక్కుల కమిటీ నివేదికను నేడు దాని అధ్యక్షుడు లోకసభ డిప్యూటీ స్పీకర్ అగు సర్దార్ హుకుంసింగ్ లోకసభలో ప్రతిపాదించారు.

గత లోకసభ సమావేశంలో శ్రీ ఎం-ఆర్- మాసాని శ్రీ నంబూద్రిపాద్ టెలిగ్రాం ఆధారంగా సభా హక్కులు మర్యాదలకు భంగం వాటిల్లిందని ప్రతిపాదించినందున ఆ విషయం హక్కుల సంఘానికి నివేదించబడింది

తనకు నివేదించిన అంశంలో సభా హక్కుల భంగం ఏమీ జరుగలేదని కమిటీ అభిప్రాయాన్ని వెల్లడించింది తనకు పంపిన టెలిగ్రాం తప్ప ఇతరాంశాలేవైన హక్కుల భంగ నేరానికి గురైన విషయం ఉంటే అలోచించాలని తనకుమాలించబడలేదు, కాబట్టి యీ విషయంలో ఇక తీసుకోవలసిన చర్య ఏమీలేదని హక్కుల కమిటీ భావించింది.

నివేదికను పరిశీలించే అవకాశం ఇవ్వాలని శ్రీ ఎం- ఆర్- మాసాని నేడు కోరారు అలా పరిశీలించకుండా లని హక్కుల కమిటీ అధ్యక్షుడుగాని సభ్యులుగాని, ఎవరైనా లోకసభ సభ్యులుగాని లాంఛనంగా ప్రతిపాదన తేవచ్చునని స్పీకర్ అన్నారు

కేరళ ముఖ్యమంత్రి హోంమంత్రికి పంపాడన్న రెండు టెలిగ్రాములూ యిప్పటివరకు రహస్యంగా ఉంచబడ్డాయి. ఈ రెండు టెలిగ్రాముల పాఠాన్ని పత్రికల్లో వచ్చిన వార్తను పోల్చిచూసి విచారించిన తర్వాతనే శాసన సభాహక్కుల భంగం కలుగలేదని భావించినట్లు కమిటి నివేదికలో పేర్కొనబడింది

నగర మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 20

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ తన 1959-60 సంవత్సర బడ్జెటును నేటి సాయంత్రం ఆమోదించినది.

ఈ బడ్జెటులో రు 8404.48మిగులు చూపబడినది

నేడు బడ్జెటులోని ఖర్చు పద్దులపై చర్చ జరిగినప్పుడు పలువురు సభ్యులు వివిధ పద్దులలో వ్యయాన్ని తగ్గించవలసినదిగా కోరారు. ఈ బడ్జెటులో చూపబడిన ఖర్చు రు. 11687.98

భూమిశిస్తు సంస్కరణల కమిటి రిపోర్టు

హైద్రాబాద్, ఫిబ్రవరి 20

భూమిశిస్తు సంస్కరణల కమిటి రిపోర్టు ప్రచురింపబడి దాని ప్రతులు రాష్ట్రశాసనసభ సభ్యులకు సమీప భవిష్యత్తులో అందివ్వబడగలవు

ఈ రిపోర్టుప్రభుత్వపరిశీలనలోఉన్నది.

డెమాక్రాటిక్ పార్టీలో వి. బి. రమణ చేరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 20

రాజ్యసభ సభ్యుడు వి-వి- రమణ తన కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి మాజీమంత్రి జి-లచ్చన్న నాయకత్వంలో ఏర్పడిన డెమాక్రటిక్ పార్టీలో చేరారు రాష్ట్రంలోను కేంద్రంలోను కాంగ్రెసు నాయకత్వం సవ్యంగా వ్యవహరించడం లేదని వీరు ఆరోపించారు,

కాంగ్రెస్ కార్యదర్శిగా శ్రీమతి కృపలానీ

నూత్నకార్యవర్గంలో 5 గురు కొత్తవారికి స్థానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించిన నూతన కార్యవర్గంలో ప్రధానివెహరూ చేర్చబడలేదు-

కాంగ్రెస్ కార్యవర్గంలోకి కొత్తగా చేర్చుకొనబడిన వారిలో శ్రీమతి సుచేతా కృపలానీ ఎం- పి- కలరు- కార్యవర్గం పు 17 గురు సభ్యుల పేర్లు శ్రీమతి గాంధి ప్రకటించినది- మరి ముగ్గురిపేర్లు తరువాత ప్రకటించబడగలవు-

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శుల్లో పూర్వపు ముగ్గురుఅనగా కాశీమల్ కైస్, సాదిక్ అలి, అల్లూరియే ఉండే సూచనలున్నవి శ్రీమతి కృపలానీ వాల్గల కార్యదర్శిని కాగలరు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటిలోని క్రొత్త సభ్యులు.- బి- పి- ధాలియా అస్సాం ముఖ్యమంత్రి, ఎస్- నిజలింగప్ప మైసూర్ మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ, బిశేష్ సేన్ పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, అబ్దుల్ ఖయ్యూమ్ అన్సారీ [బిహార్] కార్యవర్గ సభ్యత్వంనుండి తప్పుకొంటున్నవారు - వెహరూ బిహార్ ముఖ్యమంత్రి డాక్టర్ శ్రీకృష్ణ సిన్హా, పుష్పలతాదాస్, ఎమ్ ఎమ్- దౌదరి, భండూభాయ్ దేశాయి, యు ఎస్- మల్లయ్య-

క్రొత్తవర్కింగ్ కమిటిలో ఉన్న పూర్వ కమిటిలో వారు

ధేబర్, పండిత్ పంత్, మొరార్జీ దేశాయి, హాఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం అగజీవన్ రామ్, డాక్టర్ బి- సి రాయ్, కై బి- చ్యవన్, శామరావ్ వాడార్, సర్దార్ ప్రతాపసింగ్ కైరాన్ ఇకపూరించబడవలసిన మిగతామూడు స్థానాలలో కార్మిక ప్రతినిధులు తీసుకొనబడగలరు-

కాంగ్రెస్ క్రొత్త వర్కింగ్ కమిటి తొలిసమావేశాన్ని మార్చి15న జరుపుతుంది-అందు నాగపూర్ మహాసభ తీర్మాన వివరాలు చర్చింపబడగలవు- కాంగ్రెస్ ఆర్థిక కార్యక్రమాల అమలుకై కార్యకర్తలకు శిక్షణ ఇచ్చే పథకం గూడా చర్చింపబడగలదు.

మానవల్లి రామకృష్ణ కవిస్మారక వ్యాస రచన పోటీ

హైదరాబాద్, ఫిబ్ర 20

ఆర్టు అండ్ కామర్సు కళాశాల తెలుగు పారమ్పర్య సమితి కార్యదర్శి వి వీరయ్య యీక్రింది విధముగ తెలుపుచున్నారు-

మేము జరిపిన స్వర్గీయ మానవల్లి రామకృష్ణ కవిగారి ఆంధ్ర కళాశాల వ్యాసరచన పోటీలో శ్రీ డి. శ్రీనివాసరావు (యం ఏ) ద్వితీయ తెలుగు, ఆర్టు కాలేజి ఉస్మానియా యూనివర్సిటీ), బహుమతి నొందినరని తెలుపుటకు సంతసించుచున్నాను ది 28-2-59 మధ్యాహ్నం 1 గంటకు యూనివర్సిటీలో జరుగు వార్షికోత్సవ సందర్భము లో బహుమతి యివ్వబడును.

జాతీయ గ్రామీణ ఉన్నత విద్యాసంస్థ

స్థాయీ సంఘం సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్ర 20

జాతీయ గ్రామీణ ఉన్నత విద్యా సంస్థ స్థాయీసంఘ సమావేశం యీనెల 17, 18 తేదీలలో యిక్కడ జరిగింది. కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె.ఎల్ శ్రీమాలీ అధ్యక్షత వహించారు.

చర్చల తొలిదశలో డాక్టర్ శ్రీ మాలి తన అభిప్రాయాలను వెలిబుచ్చుతూ గ్రామీణ విద్యా సంస్థలను విస్తృతపరిచే ముందూ లేదా క్రొత్త తరగతులను ప్రవేశపెట్టే ముందూ ఆ సంస్థలు యింతవరకూ సాధించిన అభివృద్ధిని సమీక్షించి ఎంతవరకూ చాటి లక్ష్యం సిద్ధించిందో తెలుసుకోవడం అవసరమని అన్నారు

గ్రామీణ విద్యాసంస్థలన్నింటికీ ఒకే విధంగా రుసుములను వసూలు చేయడం వీలుపడదని స్థాయీ సంఘం నిర్ణయించింది

గ్రామీణ విద్యా సంస్థల స్టయిపెండుల పథకాన్ని కొద్ది సవరణలతో యీ స్థాయీ సంఘం ఆమోదించింది.

ఈ సమావేశానికి శ్రీ కె. డి. సయ్యిద్దీన్, కేంద్ర వ్యవసాయ మంత్రి జాన్ పి.ఎస్. దేశముఖ్, అమెరికా సాంకేతిక సహాయ సంస్థ ప్రతినిధి డాక్టర్ డబ్ల్యు ఆర్ రఫ్నర్, ఫోర్డుఫౌండేషన్ సంస్థ ప్రతినిధి డాక్టర్ ఎస్. ఎస్ స్మిగర్, శ్రీ ఎస్ కె రావ్ లు ప్రత్యేకాహ్వానంపై హాజరయ్యారు.

కేంద్ర మంత్రిత్వ శాఖ ఉద్యోగుల మధ్య ఆటల పోటీలు

ప్రప్రథమంగా శ్రీ పంత్ చే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఫిబ్ర 21

అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలకూ చెందిన దాదాపు 600 మంది ప్రభుత్వోద్యోగులు యిక్కడ యీ నెల 25వ తేదీన ప్రారంభమయ్యే అంతర్ మంత్రిత్వశాఖల ఆటల పోటీలలో పాల్గొంటున్నారు. ఇలాంటి పోటీలు జరగడం యిదే తొలిసారి

నేషనల్ స్టేడియంలో యీ నెల 25వ తేదీన మధ్యాహ్నం 3 న్నరగంటలకు దేశీయాంగ మంత్రి, శ్రీ గోవింద వల్లభపంత్ యీ ఆటల పోటీలకు ప్రారంభోత్సవం జరుపుతారు ఆటల పోటీ ముగింపు ఉత్సవానికి కేంద్ర వ్యాయశాఖా మంత్రి, శ్రీ ఎ. కె. సేన్ అధ్యక్షతవహిస్తారు. పోటీలలో నెగ్గినవారికి బహుమతులు వంచిపెడతారు.

పరుగు, ఎత్తుదూకడం, సైకిలు తొక్కడం, జరుపుఎత్తడం- యీ మొదలైన పోటీలేగాక విచిత్ర వేషధారణ కూడా వుంటుంది 40 పళ్ళు పైబడిన ఉద్యోగులకు ఒక పోటీ వుంటుంది 'మ్యూజికల్ చైర్స్' వంటి పోటీలు స్త్రీలకోసం జరుగుతాయి. ఈ నెల 25వ తేదీనుంచి 27వ తేదీ వరకూ ఈ పోటీ జరుగుతుంది తుది పోటీలు ఫిబ్రవరి 28మార్చి 1వ తేదీలలో జరుగుతాయి

ఈ పోటీలలో నెగ్గి ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన మంత్రిత్వ శాఖలకు రెండు షీల్డులిస్తారు వ్యక్తిగత పోటీలలో నెగ్గిన వారికికూడా కప్పులు బహూకరిస్తారు .....

సాలార్జంగ్ మ్యూజియం

జాతీయ సంస్థగా పరిగణన

న్యూఢిల్లీ, ఫిబ్ర 20

హైదరాబాదులోని సాలార్జంగ్ మ్యూజియంనూ, గ్రంథాలయాన్ని జాతీయ మ్యూజియం, గ్రంథాలయాలుగా అభివృద్ధి చేయడానికిగాను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వుకు లోబడి కేంద్రప్రభుత్వం 1958 డిసెంబరు 24 తేదీన తమ ఆధీనంలోకి తీసుకున్నదని కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ లోకసభలో శ్రీ విద్యాచరణ్ శుక్లా మరో 3 మంది సభ్యులు అడిగిన ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియజేశారు

మ్యూజియంకు కొత్త భవనాన్ని నిర్మించడానికి 1 లక్షల రూపాయలు, దాని నిర్వహణకు ఏటేటా 3 లక్షల రూపాయలు వ్యయం కాగలదని కూడా శ్రీ హుమాయూన్ కబీర్ వివరించారు.

4 వ వారము.
ప్రేక్షకులు అద్భుతముగా పొగడుచున్న ఉజ్వల చిత్రము.
నవకేతన్స్
నిఘా

తారా: దేవానంద్, మధుబాల, నళినీజయవంత్, కిషోర్ సాహు, నజీర్ హుసేన్, సప్రు, ఆగ.
రాయల్
హైదరాబాద్.
&
లిబర్టి
హైదరాబాద్.
నేడు 3 ఆటలు:
3-30, 6-30 మరియు 9-30 గం॥
శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.
(Trupix)

విళంబి సం॥ మాఘ శు॥ త్రయోదశి
సా॥ 5-37 పుష్యమి రా 8-51
వర్జ్యం లేదు
(శాలివాహన శకము 2-12-1880)
1959 ఫిబ్రవరి 21 శనివారము

నిజమైన శాంతికి బాట

"జైలులో ఒక రకమునకే చెందిన రొట్టె, పప్పు, పులుసు - ఉన్నట్లే, ఒక అఖండాత్మయే, ఒక అష్టప్రకృతిమయ శరీరమే ఉన్నవి. వీని తోపరమేశ్వరుడు రకరకముల వస్తువులను తయారు చేయుచున్నాడు. మనమీ వస్తువులను చూచి భిన్నభిన్నములు పరస్పర విరుద్ధములైన మంచి చెడుగుల అనుభవమును పొందుచుందుము. వీని నతిక్రమించి మనము నిజమైన శాంతిని పొందవలెననిన ఈ వస్తునిర్మాత యొక్క తత్త్వమును పట్టుకొని అతని పరిచయము సంపాదింపవలె".

---వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280
1959 ఫిబ్రవరి 21
శని వారము

రైల్వే నేరాలు

ఈసారి పార్లమెంటు సమావేశములో రైల్వే నేరాలను గూర్చిన యొక చట్టము ఆమోదింపబడినది పార్లమెంటు ఉభయ సభలు యీ చట్టమును చర్చించి ఆమోదించినవి. ఈ చట్టముప్రకారము రైల్వేనేరాలకు ఇప్పటి కన్న యెక్కువ శిక్ష విధింప బడగలదు. కొంచెము ఆలోచించినచో, యీ చట్టము అవశ్యకత స్పష్టము కాగలదు. ఈ మధ్య రైల్వేనేరాలు చాల యెక్కువగుచున్నవి. రైల్వేల సమర్థతలోపించుటకు యీ నేరస్థుల కార్యకలాపాలుగూడ ఒక కారణమగుచున్నవి. రైల్వే క్రమశిక్షణను ఉల్లంఘించు పద్ధతులను, పనులను సహించుట సరియైనది కాజాలదు. ఈ విషయమై గట్టి చర్యలు తీసికొనుట మిక్కిలి అవసరము.

కొందరు సభ్యులు రైల్వే శాఖలో తగు సౌకర్యాలు లేవని యీ సందర్భమున ఆక్షేపించియున్నారు. ఈ ఆక్షేపణలోని సత్యమును మేము నిరాకరించుట లేదు, కాని రైల్వే శాఖలోని లోపాలను జూచి, యీ నేరాలు జరుగవలెనని తెలుపుట సమంజసము కాజాలదు. రైల్వే శాఖలోని లోపాలను తప్పక నివారించవలసినదే. కానియీలోపాలు ఉన్నందువలన నేరాలు జరిగిన ఫరవా లేదని భావించు మనస్తత్వము సరియైనది కాదు.

రైల్వే నేరాలు ముఖ్యముగా రెండు తరగతులకు చెందియున్నవి. మొదటిది గొలుసులాగి రైలును ఆపుట, రెండవది టికెట్లు లేక ప్రయాణము చేయుట ఈ రెండు నేరాలు గూడ సహింపరానివి పార్లమెంటులో రైల్వేశాఖ మంత్రి గారు యిచ్చిన వివరాల ప్రకారము గడచిన సంవత్సరము గొలుసులాగి అనవసరముగా రైళ్లను ఆపిన నిదర్శనాలు ఇరువదియారు వేల వరకు కలవని తెలియుచున్నది ఇందులోచాల మందికి శిక్షవిధించుట జరుగగలదు. అసలు నేరస్తులు దొరుకుటగూడ కొంత కష్టమగుచున్నది. ఈ గొలుసును లాగి రైళ్ళను ఆపు పనులు చేయువారు, ఇతర ప్రయాణీకులకు చాల ఇబ్బంది కలిగించినవారగుచున్నారు కేవలము వినోదముకొరకు, రైల్వే క్రమశిక్షణఉల్లంఘించుకుతూహలముకొరకులేక తమ సౌకర్యార్థము రైళ్ళలో ప్రవేశ నిష్క్రమణాది కార్యాలకొరకు యీ గొలుసులను లాగుట జరుగుచున్నది. మొత్తముమీద దీనిని నిరోధించ వలసిన అవశ్యకత కలదు.

రైల్వే నేరాలలో టికెట్లు లేని ప్రయాణీకుల సమస్య మరొక ముఖ్యసమస్యగా నున్నది. వీరిసంఖ్య చాల పెద్దదిగా నుండగలదు రైళ్ళలోని విపరీతమైన ఒత్తిడికిగూడ కొన్ని సందర్భాలలో యీ టికెట్లులేని ప్రయాణీకులు కారణభూతులగుచున్నారు. ఇందువలన రైళ్ళకు రావలసిన ఆదాయ ముకూడ రాకపోవుచున్నది. ఇది జాతీయ మైననష్టము. ఈ రకముటికెట్లు లేక ప్రయాణాలు చేయువారిలో అత్యధిక సంఖ్యాకులు శిక్షనుండి తప్పించుకొనుచున్నారు. కొన్ని రైల్వేమార్గాలమీద కూర గాయల వ్యాపారము చేయువారు, పెరుగు, నెయ్యి విక్రయించువారు, ఇటువంటి పనులు గావించు వారిలో కలరు. వీరు రైళ్ళనుఆపి టికెట్లు లేకరైలుడబ్బాలలో ప్రవేశించి, కొన్ని సందర్భాలలో రైలు పెట్టెల మీది భాగమును కూడ ఆక్రమించి అల్లరి చేయుచు, ప్రయాణీకులకు ఎంత యో ఇబ్బంది కలుగజేయుచు, రైల్వే శాసనాలను, క్రమశిక్షణను నిరర్థకము గావించు చున్నారు. ఈ పనులను సకాలములో నిరోధించి, రైల్వే శాసనాలను, నిబంధనలను కరినముగా అమలు చేయుట మిక్కిలి అవసరము.

సైప్రస్ సమస్య:

లండన్ చర్చల్లో సంపూర్ణాంగీకారం

మరో ఏడాదిలో స్వతంత్ర సైప్రస్ రిపబ్లిక్ అవతరణకు ఒప్పందం

లండన్, ఫిబ్రవరి 20

లండన్‌లో గత రాత్రి జరిగిన సైప్రస్ రౌండ్ టేబుల్ సమావేశమందు స్వతంత్ర సైప్రస్ రిపబ్లిక్ స్థాపనను ఉద్దేశిస్తూ ఒప్పందంపై సంతకాలుంచ బడ్డాయి. ఏకగ్రీవాంగీకారం లభించిందనీ సైప్రస్ చర్చలు ముగిశాయనీ టర్కీ విదేశాంగ మంత్రి ఫాతిన్ జోర్లూ ఒక ప్రకటన చేశాడు.

నేడు యీ ఒప్పందంమీద టర్కీ ప్రధాని అదనాన్ మెండెర్స్‌కూడా సంతకం చేస్తున్నాడు. ఒప్పందం అతని సంతకానికై లండన్ క్లినిక్‌కు తీసుకుపోబడింది గ్రీకుప్రధాని కారమాన్లిస్, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ వెళ్ళి మెండెర్స్‌ను నేడు పరామర్శించారు

గత రాత్రి ఒప్పందం కుదిరిన తుది సమావేశానికి గ్రీక్ సైప్రియట్ నాయకుడు ఆర్చిబిషప్ మకారియస్, టర్కిష్ సైప్రియట్ నాయకుడుడాక్టర్ ఫారిల్ కచక్‌లుకూడా హాజరయ్యారు.

గత నాల్గేండ్లుగా హింసాత్మకమైన సైప్రస్‌లోశాంతిని సాధించేందుకు ఉద్దేశించి గత 15 దినాలుగా మొదట జూరిచ్‌లో తర్వాత లండన్‌లో జరిగిన సమాలోచనలు నేటితో ముగిశాయి.

మొట్టమొదట సమావేశ భవనం నుండి బయటికివచ్చిన వ్యక్తి జోర్లూ. అతనిని విలేఖరులు చుట్టుముట్టి ఒప్పందం కుదిరిందా అని ప్రశ్నించగా అతడు నవ్వుతూ "అవును" అన్నాడు మాక్మిలన్, కారమాన్లిస్ సంతకాలు చేశారు ఆర్చిబిషప్ మకారియస్ కూడా సంతకం చేశాడు. రాణీదేవరం అంటూ ఏమీ జరుగలేదు అని జోర్లూ వివరించాడు తర్వాత మాక్మిలన్, కారమాన్లిస్ వెళ్ళిపోయారు. గ్రీక్ విదేశాంగ మంత్రి రల్‌ఫాఫ్ బయటికి రాగా అతనిని విలేఖరులు ప్రశ్నించారు, అతడు రెండు చేతులు జోడించి "మా టికి నూరు [illegible] అని చెప్పాడు. ఆర్చిబిషప్ మకారియస్ కొద్ది రోజుల్లో ఆథెన్సు తిరిగి సైప్రస్‌కు వెళ్ళిపోతున్నట్లు ప్రకటించాడు ఈ ఒప్పందంపట్ల హర్షాన్నికూడా అతడు వెల్లడించాడు-

లండన్, ఫిబ్రవరి 20. అంకారా, నికోసియాల్లోఒకేసారిగాసోమవారంఖాదు ఒప్పందం పాఠం ప్రకటింపబడుతుంది

గ్రీస్, టర్కీ దేశాలమధ్య కుదిరిన జూరిచ్ ఒప్పందాన్ని బ్రిటిష్ అంగీకరించడమే యిప్పటి ఒప్పందపు సారాంశమని బ్రిటిష్ వర్గాలవారు పేర్కొన్నారు సైప్రస్‌లోని బ్రిటిష్ స్థావరాల సార్వభౌమత్వాధికారాన్ని గురించి గ్రీకు, టర్కీ, సైప్రస్ నాయకులు ఒప్పుకున్నారట

ఆకస్వతంత్ర సైప్రస్ రిపబ్లిక్ అవతరణ మరో ఏడాదిలో జరుగుతుందనీ యీ లోగా అధికారం స్వాధీనంచేయడానికి మరో 3 నెలల్లో పని ప్రారంభమౌతుందనీకూడా అధికార ప్రతినిధి ఒకరన్నారు

సాధ్యమైనంత త్వరలోనే సైప్రస్‌లో అత్యవసరస్థితిని తొలగించగలమని గత రాత్రి కామన్స్‌సభలో బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ తెలిపాడు. దీని ప్రకారం డిటెన్యూలు విడుదల అవుతారు బహిష్కరింపబడినవారు తిరిగి సైప్రస్ చేరుకోగలుగుతారు

'శాంతికోసం విజ్ఞాన శాస్త్రం' ప్రదర్శనం

గవర్నర్ సాచార్ చే 22 వ తేదీన ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఫిబ్ర 20

"శాంతికోసం విజ్ఞాన శాస్త్రం" అన్న ప్రదర్శనానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సాచార్ ఈ నెల 22 వతేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు ముకరంజాహి రోడ్డులోగల ఎగ్జిబిషన్ అవరణలో ప్రారంభోత్సవం జరుపుతారు

హైదరాబాదు రీజినల్ రిసెర్చి లేబరేటరీ డైరెక్టర్ డా॥ఎస్ హుసేన్ జహీర్ ఈ సందర్శనంలో జరిగే సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తారు. హైదరాబాదులోని అమెరికా సమాచార శాఖ గంధాలయాధికారి జార్జి ఇ మిల్లర్ సభికులకు స్వాగతం చెబుతారు.

అమెరికా సమాచార శాఖ ఏర్పాటు చేస్తున్న ఈ "శాంతికోసం విజ్ఞాన శాస్త్రం" ప్రదర్శనాన్ని ఫిబ్రవరి 28 నుంచి మార్చి 2 వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 3 నుంచి 8 గంటలవరకూ, ఆదివారాలలో ఉదయం 9 నుంచి 12 సాయంత్రం 3 నుంచి 8గంటలవరకూ ప్రజలు ఉచితంగా వచ్చి చూడవచ్చును.

భారత, అమెరికా, తదితర స్వేచ్ఛా దేశాల శాస్త్రవేత్తలు అణు అంతరిక్ష పరిశోధనలను మానవకోటి ప్రయోజనానికి ఎట్లా ఉపయోగిస్తున్నదీ సామాన్యులకు కూడా అర్థం అయ్యేలాగా ఈ ప్రదర్శనం కూర్చబడింది.

భారతదేశం-ట్రాంబేలో ఏర్పాటు చేసిన తొలి స్విమ్మింగ్ పూల్ అణుశక్తి ఉత్పాదక యంత్రం సమూనాలు అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం నమూనాలు ఇందలి ప్రత్యేక ఆకర్షణలు.

ఈ ఎగ్జిబిషన్‌లో 80 పెద్దపెద్ద చిత్రాలు- చాలావాటికి ఫ్లాష్‌లైట్ల ఏర్పాటుతో- ఉన్నవి. అంతరిక్ష పరిశోధనల విషయంలో జరుగుతున్న అభివృద్ధిని, అణుశక్తి రంగంలో జరిగిన అద్భుత విజయాలను ఈ చిత్రాలు వివరిస్తున్నవి. ముఖ్యంగా రేడియో ఐసోటోపుల వల్ల కలుగగల ప్రయోజనాలను వీటిద్వారా గ్రహించవచ్చును.

"అణుశక్తి శాంతికాల ప్రయోజనాలు" అనే పేరుతో ఒక ప్రదర్శనం 1955 మార్చి నెలలో మొదట ఢిల్లీలో చూపబడి ఆ తరువాత భారత దేశంలోని అనేక ప్రధాన నగరాలలో ఇది వరకు చూపబడింది 1958 జూన్ నెలలో ఆ ప్రదర్శనానికి "అనంత జ్ఞానరీతం" అనే విభాగం జోడించబడి "శాంతికోసం విజ్ఞాన శాస్త్రం" అని పేరు మార్చబడింది.

ఎక్స్‌ప్లోరర్ ఉపగ్రహ ప్రయోగం గురించిన రంగుల చలనచిత్రం ఒకటీ, అణుశక్తి శాంతికాల ప్రయోజనాలను చూపే రంగుల చలన చిత్రం ఒకటీ కూడా ఈ ఎగ్జిబిషన్‌లో చూపుతారు.

పాశ్చాత్యరాజ్యాల జవాబులకు మాస్కో రేడియో నిరసన

లండన్, ఫిబ్ర 20

జర్మన్ శాంతిసంధికై పాశ్చాత్యరాజ్యాలు కావించిన ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు సహేతుక పరిష్కారానికి దారితీయబోవనిచెప్పి మాస్కో రేడియో నిరసించింది-

ఫిబ్రవరి 16న పాశ్చాత్యరాజ్యాల జవాబులు రష్యాకు అందజేయ బడ్డాయి- ఈ జవాబుల్లో అన్ని దృక్పథాలతోనూ ఒకవిదేశాంగమంత్రుల సమావేశంలో జర్మన్ సమస్యా పరిశీలన ప్రతిపాదించ బడింది.

జనవరి 10న 31 దేశాలతో కూడిన సమావేశంలో జర్మన్ శాంతి సంధి సమాలోచనలు జరగాలని రష్యా ప్రతిపాదించి ఉంది-

ఊరేగింపుల నగరం కలకత్తా

ప్రధాని నెహూ ఛలోక్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

కలకత్తాను యిప్పుడు "ఊరేగింపుల నగరం" అని పిలవాలని నిన్న లోకసభలో ప్రధానినెహూ ఛలోక్తిగా అన్నారు. కొందరు శాశ్వతంగా చట్టోల్లంఘన, సత్యాగ్రహం, ఊరేగింపులపట్ల శ్రద్ధవహిస్తున్నారని ఆయన అన్నారు

సోషలిస్టు సభ్యుడు, అన్యాయం జరుగుతుంటే యీపద్ధతిపట్ల శ్రద్ధ అవసరమౌతుంది

నెహూ అదే నేనూ అంటున్నాను, మేమేమిచేయాలి? కలకత్తా చూడండి అదొక ఊరేగింపులనగరం, ఎప్పుడూ ఏదో ఊరేగింపు- అందోళన ఉంటూనేఉంటుంది. అసలు సమస్యా లేకపోయినా ఊరేగింపు లుంటాయి.

భారతాభ్యున్నతికై నైష్పృహిక త్యాగం

పాశ్చాత్య ప్రపంచం కావించాలని సూచిస్తూ సెనేటర్ కెన్నెడీ తీర్మానం

వాషింగ్టన్, ఫిబ్ర 20

భారతదేశపు ఆర్థికాభ్యున్నతికిగల అవసరాలేమిటో, వాటిని ఏవిధంగా తీర్చేవీలున్నదో వివరంగా అవగాహన చేసుకోడానికిగాను అమెరికా తదితర కమ్యూనిస్టేతర దేశాలతో కలిసి ఇండియాకు ఒక ప్రతినిధివర్గాన్ని పంపించాలని సూచిస్తూ డెమోక్రటిక్ సెనేటర్ జాన్ కెన్నెడీ అమెరికా కాంగ్రెసులో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాడు.

జాన్ కెన్నెడీ సెనేట్ విదేశాంగ వ్యవహారాల కమిటీలో సభ్యుడు; అంతేగాక యీమాసం అధ్యక్షుడు ఎన్నికలో డెమోక్రటిక్ అభ్యర్థిగా పోటీ చేయగల అవకాశం ఉన్నవ్యక్తి.

"ఇది ఇండియాకు చాలా సంక్లిష్ట సంవత్సరం- పాశ్చాత్య ప్రపంచం నుండి దీర్ఘకాలికమైన సహాయం తగినంత అందడంద్వారా భవిష్యత్తును ఉజ్జ్వలం చేసుకోగల కృషికి పూనుకొనే ధైర్యోత్సాహాలు భారతీయులకు ఉండడం అవసరం" అని కెన్నెడీ తన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ అన్నాడు స్వల్పవ్యవధి సహాయం అందజేసే లాభంలేదు స్వల్పవ్యవధి సహాయతాకృషివల్ల భారతీయ అభివృద్ధి కార్యక్రమాలన్నీ త్రిశంకు స్వర్గంపాలవుతాయి అని కెన్నెడీ అభిప్రాయం వెల్లడించాడు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సంపూర్ణంగా విజయవంతంగా ముగియడానికి తృతీయ ప్రణాళిక తయారుచేసుకోడానికి అనువుగా భారతదేశానికివెళ్ళే ప్రతినిధివర్గం అక్కడి వాయకులతో వివరంగా చర్చించాలని కెన్నెడీ ప్రతిపాదించాడు.

ధనంపెట్టబడి పెట్టగలిగిన దేశాలన్నీకూడా ఇండియా అవసరాల్ని చర్చించి ఒక పథకాన్ని తయారుచేసి ఎవరెంతెంత పెట్టుబడి పెట్టాలిందీ తమతమ ప్రభుత్వాలకు వివరించాలని గత సంవత్సరం కూడా సెనేటర్ కూపర్ ఒక సూచన చేశామనీ ఆ సూచనాంశం యీయేడు మరీ అవశ్యకంగా ఉన్నట్లు తోస్తున్నదనీ కెన్నెడీ అన్నాడు ఇండియా అవసరాలకోసం నైష్పృహిక త్యాగం చేయడానికై అతడు కెనడా, బ్రిటన్ జర్మనీ, జపాన్, అమెరికాలను సూచించాడు ఈ దేశాల ప్రతినిధివర్గంలో జాన్ మెక్లాయ్ [అమెరికా], పర్ ఒలివర్ ఫ్రాంక్స్ [బ్రిటన్], ఎస్కాట్ రీడ్ [కెనడా] ఉంటే బాగుంటుందని కూడా అతని అభిప్రాయం వెల్లడించబడింది

అమెరికా ప్రతినిధులసభలో ఇద్దరు కాంగ్రెసు సభ్యులు కూడా ఇదే మాదిరి తీర్మానాన్ని నిన్ననే ప్రతిపాదించారు. వారు: 1951-53లో అమెరికా రాయబారిగాఉన్న డెమోక్రాట్ చెస్టర్ బౌల్స్, రిపబ్లికన్ చెస్టర్ మెర్రో- ఎవరూ ప్రసంగించలేదు- ఒక కాంగ్రెసు సభ్యుని మృతిపట్ల సంతాప సూచకంగా వెంటనే సభ వాయిదాపడింది-

రూర్కేలావద్ద పైప్ ఫాబ్రికేషన్ మిల్లు స్థాపన

3 కోట్ల ఖర్చు అంచనా: విదేశీకంపెనీలతో భారత ప్రభుత్వం సమాలోచనలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 20

నూనెపైపు లైన్ల నిర్మాణానికై పైప్ ఫాబ్రికేషన్ మిల్లును మనదేశంలో స్థాపించేందుకు భారత ప్రభుత్వం అనేక విదేశీ కంపెనీలతో సమాలోచిస్తున్నది

ఈ సంప్రదింపులు ఒక వ్యవస్థాపనాత్మక ఒప్పందం కుదిరితే అప్పటినుండి 18 నెలల్లోగా పైప్ ఫాబ్రికేషన్ మిల్లు స్థాపన జరుగుతుంది. బహుశా యీమిల్లు రూర్కేలా వద్దనే ఏర్పాటు చేస్తారని ఇందుకు 3 కోట్లు కాగలదనీ అనుకుంటున్నారు.

ప్రభుత్వం గౌహాతిలో జాతీయలో స్థాపించ దలిచిన రెండు నూనె శుద్ధి కర్మాగారాలకు అవసరమైన సామగ్రి మనదేశంలో ఏమేమి దొరుకుతుందో పనికూడా ప్రభుత్వం లెక్కతీస్తున్నది. ఈ శుద్ధి కర్మాగారాలకు కూడా యిల్‌ను చేరవేసేందుకు రెండు అంకెల్లో ఒక పైపులైనును అయిలిండియా ప్రయివేట్ లిమిటెడ్ వారు కూడా ఒక పైప్‌లైన్ నిర్మించాల్సి ఉంది ఎగువ అస్సాంలోని నూనెగనులనుండి బారౌనికి 750మైళ్ళు గౌహాతి నిఫైనరీకి 280 మైళ్ళు దూరం ఉంది.

ఏడాదికి 2-75 మిలియన్ టన్నుల నూనెను ఉత్పత్తి చేయాల్సి ఉన్న "అయిలిండియా" వారుఇప్పుడికిఎగువ అస్సాంలో 48నూనెబావులుతవ్వారు.

త్వరలో నారాయణపేటలో పోస్టాఫీసు ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్ర 20

నారాయణ పేటలో పోస్టాఫీసు ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏప్రిల్ నెలలో చేపట్టబడగలదని 1959-60 లోనే తంతి-తపాలాశాఖ అవని పూర్తి చేయగలదని ప్రభుత్వ సమాచారశాఖ తెలియ జేస్తున్నది.

నారాయణ పేటలో పోస్టాఫీసు శాఖాలని గోలకొండ పత్రికలో 17-1-59 నాడు ప్రజల అభ్యర్థన ప్రకటింపబడింది.

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు:

అక్రమ సంతానానికి ఆశ్రయ కల్పన

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ ధనసహాయం

న్యూఢిల్లీ, ఫిబ్ర 20

అక్రమ సంతానానికి ఆశ్రయం కల్పించే సాంఘిక సంక్షేమ సంస్థలకు సహాయంగా కేంద్రసాంఘిక సంక్షేమ సంస్థ వెలకొల్పబడినప్పటినుంచీ ఇంతవరకూ రూ 11,74,770లు మంజూరు చేసిందని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె ఎల్. శ్రీ మాలి లోకసభలో శ్రీమతి ఇలా పాల్ చౌదరి ప్రశ్నకు యిచ్చిన లిఖితపూర్వకసమాధానంలో తెలియజేశారు

పురావస్తుశాఖశతాబ్ద్యుత్సవాలు

కేంద్ర పురావస్తు శాస్త్ర సలహా మండలి క్రిందటి సమావేశంలో చేసిన సిఫార్సును అనుసరించి, ఇండియాలో ఆసియా పురావస్తు శాస్త్రజ్ఞులు సమావేశం జరపడానికి చర్యలు ఏమైనా తీసుకున్నారా? అని శ్రీ హెచ్ ఎమ్ ముఖర్జీ, శ్రీ మహమ్మద్ ఎలియాస్‌లు వేసిన ఒక ప్రశ్నకు జవాబిస్తూ 1961-62లో పురావస్తు శాఖ శతాబ్ద్యుత్సవాల సందర్భంలో యీసమావేశాన్ని జరపాలని అనుకుంటున్నామని, కేంద్ర పురావస్తు శాస్త్ర సలహా మండలి స్థాయీ సంఘం నవంబరు సమావేశంలో యిందుకు సంబంధించిన వివరాలను నిర్ణయిస్తుందనీ వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ లోకసభలో వెల్లడించారు

హిందీ - ఆంగ్లంలో రాజ్యాంగ ప్రతి

ఒకే సంపుటంలో హిందీ, ఆంగ్ల భాషలు రెండింటిలోను రచించబడిన భారత రాజ్యాంగం ప్రతులు వచ్చేకొంది రోజులలో అమ్మకానికి సిద్ధం కాగలవనీ యీ ప్రతి ఖరీదు 4 25 రూపాయలనీ, రాజ్యాంగం ఆంగ్ల ప్రతి ఖరీదు 6 25 రూపాయలనీ, ఇంతకు పూర్వపు హిందీప్రతివెల 1 62 రూపాయలనీ కేంద్ర వ్యాయశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్ యం, హజార్నవిస్ లోకసభలో వెల్లడించారు.

ఖరీఫ్ పంటనుంచి సేకరణ

ప్రస్తుత ఖరీఫ్ పంటలో కేంద్రప్రభుత్వం బియ్యాన్ని మాత్రమే ఖరీదు చేసిందనీ, 1959 జనవరి 25 వరకూ ఖరీదుచేసిన మొత్తం దాదాపు 1 86,000 టన్నులనీ కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

కార్మిక తరగతి కుటుంబాల ఆయ, వ్యయాల సర్వే

"అఖిల భారత కార్మిక తరగతి కుటుంబాల ఆయ, వ్యయాల సర్వే 50 కేంద్రాలలో జరుగుతోంది ఈ కార్యక్రమం క్రింద 24 వేల కుటుంబాలను సర్వే చేయబడుతాయి 1959 జనవరి వరకూ దాదాపు 10 వేల కుటుంబాలను సర్వే చేయడమయింది. వర్తమాన సంవత్సరాంతానికి యీ సర్వే కార్యక్రమం పూర్తి కాగలదని అంచనా" అని లోకసభలో కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అలీదాకీ తెలియ చేశారు.

సంస్కృత భాషలోని ఉత్తమ కావ్యాల తర్జుమా

సంస్కృత భాషలోని ఉత్తమ కావ్యాలను ప్రాంతీయ భాషలలోకి అనువదించడానికి తీసుకున్న చర్యలను, తీసుకోదలచిన చర్యలను కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల ఉపమంత్రి డాక్టర్ యం యం దాస్ లోకసభలో శ్రీ రామకృష్ణన్ అడిగిన ప్రశ్నకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో వివరించారు సంస్కృత భాషలోని కొన్ని ఉత్తమ కావ్యాలను ప్రాంతీయ భాషల్లోకి అనువదించడానికి సాహిత్య అకాడమీ పథకం ఒకటి వున్నదనీ, హిందీ మినహాగా యితర ప్రాంతీయ భాషలలోకి ఉత్తమ సంస్కృతకావ్యాలను అనువరించే కార్యక్రమాన్ని "అధునిక భారతీయ భాషల అభివృద్ధి [హిందీ మినహాగా]" కి ధనసహాయం చేసే భారత ప్రభుత్వ పథకంలో చేర్చాలని తలపెట్టబడినదనీ డాక్టర్ యం యం దాస్ వెల్లడించారు.

పైరుల ఉత్పత్తి

పైరులను ఉత్పత్తిచేసే మూడు కొత్త సంస్థల స్థాపనకు లైసెన్సులు మంజూరు చేయబడ్డాయని కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ మహాబాయి సాహెబ్ ఉస్మాన్ అలీఖాన్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఇప్పుడు పనిచేస్తున్న రెండు సంస్థలను విస్తృతం చేసేందుకుకూడా లైసెన్సు లిచ్చారు

ప్రభుత్వారంభ తొలినాళ్ళవరకూ ఒక సైజు పైరులకు శాశ్వతంగా

సవరించబడిన కేరళ విద్యాబిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్ర 20

కేరళ విద్యా బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించినట్లు నేడు లోకసభలో హోంమంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్ ప్రకటించారు

శాసన విమర్శలకు గురయిన కేరళ విద్యాబిల్లును 1957 సెప్టెంబర్‌లోనే కేరళ అసెంబ్లీ ఆమోదించింది- కాని రాష్ట్రపతి దానిలోని కొన్ని క్లాజులను గురించి అభిప్రాయాలకై సుప్రీం కోర్టుకు పంపారు- సుప్రీంకోర్టు అభిప్రాయాల ననుసరించి ఆ బిల్లు ఆమోదింపబడకుండా నే తిరిగి రాష్ట్ర శాసన సభకు పంపివేయబడింది.

సవరించబడిన కేరళ విద్యాబిల్లును కేరళ అసెంబ్లీ ఆమోదించింది- శాశ్వత రాష్ట్రపతి ఆమోదానికి పంపబడింది

మొదట్లో ఆమోదింప బడిన కేరళ విద్యాబిల్లుప్రకారం పరిగా నిర్వహింపబడని ఏ విద్యాసంస్థలను గాని ప్రభుత్వం చేపట్టవచ్చును. ఉత్తమంగా నిర్వహించే ఉద్దేశం విద్యాసంస్థనయినా చెప్పట్టే వీలుండేది, ప్రస్తుతం ఆంగ్లో- ఇండియన్ పాఠశాలలు యీ బిల్లు అవసరాల నుండి తొలగింపబడ్డాయి మైనారిటీ వర్గపు పాఠశాలలుఅనే ఒక తరగతి తయారుచేయబడి వాటికికూడా బిల్లు అధికారాలు వర్తించకుండా సవరించబడింది-

త్వరలోనే బిల్లు అమల్లోకి తేబడుతుందని కేరళ విద్యామంత్రి తోకెచ్ ముందస్వారి విలేఖరులకు చెప్పారు

సవరించ బడిన యీ బిల్లు తిరిగి రాష్ట్రపతి ఆమోదానికి అనవరి 14వ చేరింది-

నేటి ధరలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు ఫోన్ 4412.

హైదరాబాదు, ఫిబ్రవరి 20, 50 కేజీలు. పల్లా ఒక్కంటికి వస్తే

దొడ్డు బియ్యం	51-12-0 52-4-0
వెంబర్లు కొ॥	54-0-0 56-0-0
పొలిబర్లు పా॥	68-0-0 70-0-0
కొత్త సాంబార్లు	58-0-0 62-0-0
తూకలు	82-0-0 42-0-0
వరంగల్ పాం॥ పా॥	72-0-0 76-0-0
కందులు పెద్దవి కొ॥	62-0-0 66-0-0
కందులు చిన్నవి కొ॥	54-0-0 57-0-0
మిరుములు	55-0-0 57-0-0
పెసరలు కొ॥	50-0-0 57-0-0
శెనగలు	47-0-0 52-0-0
పెసళ్లు కొ॥	58-0-0 59-0-0
తెల్లజొన్నలు	39-0-0 42-0-0
పచ్చజొన్నలు	35-0-0 36-8-0
మరపాయలు	180 0-0 215-0 0
పసుపు	60-0-0 70-0-0
వుల్లిగడ్డ కొ॥	14-0-0 19-0-0
చింతపండు కొ॥	65-0-0 77-0-0
నల్ల వుప్పు	34-0-0 35-0-0
తెల్లనువ్వులు	89-0-0 93-0-0
పత్తలు	40-0-0 44-0-0
బోన్ చెక్కర (వ॥18)	
పెద్ద కండిపప్పు	85-0-0 88-0-0
చిన్న కండిపప్పు	84-0-0 85-0-0
పెసరపప్పు	74-0-0 75-0-0
పెసరపప్పు	80-0-0 85-0-0
మినుపపప్పు	74-0-0 76-0-0
లంకపిండి	76-0-0 78-0-0
అముదాలు	60-14-0
యెర్రనువ్వులు	88-0-0 89-0-0
యెర్రబొబ్బర్లు	50-0-0 51-0-0
12 శేర్ల	
అల్లం	8-0-0 8-0-0
కొత్త యెల్లిగడ్డ	4-8-0 8-0-0
పల్కునూనె	13-8-0
అలుగడ్డలు	4 0-0 4-4-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన వరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం-4890

హైదరాబాదు, ఫిబ్రవరి 20

బంగారం	117-10-0
ఆర్నోర్ పీపులు	11-0-0
పవరసు	75-0-0
వెండి 100తు.	198-8-0
చిల్లర తు॥	8-0-0

ప్రకటన

క్రేస్లర్ కార్పొరేషన్ వర్క్సు యు. ఎస్. ఎ మరియు ఫియట్ వర్క్సు ఇటలీలో బాగా పరీక్షించిన పిడప ఫియట్, డాడ్జి, ప్లైమౌత్, ఫార్గో అండ్ డెసోటోలకు ఫిట్ చేయబడుచున్న ప్రకాష్ స్పేర్ ప్లగ్గులు పెద్ద స్టాకులో గలవు. సేల్స్‌టాక్స్ మినహాయించి డజను రు. 36/- లకు లభించుచున్నవి.

బొంబాయి సైకిల్ & మోటార్ ఏజన్సీ లిమిటెడ్.

గిన్‌వాలా బిల్డింగ్స్, మహాత్మాగాంధీరోడ్ సికింద్రాబాద్. ఫోన్ నెం. 6891.

(Saba)

దివాన్ ఛౌడి వద్ద గొప్ప వేలం

నేడు శనిశి మరియు రేపు ఉదయం 10 గం॥ వేలం.

పెద్ద మొత్తములో రంగూన్ టేక్‌వుడ్, దూలములు, రాళ్లపట్లు తలుపులు, కిటికీలు, జంక్ షీట్లు ఇనుప దూలములు, గర్డర్లు మరియు నిర్మాణపు పనిముట్లు, ఫర్నిచర్, క్రాకరీ డ్యూరీలు, పంఖాలు, సైకిళ్ళు ఉపయోగించబడిన మోటారు విడిభాగములు, ఉర్దూ రెమింగ్టన్ టైపు రైటర్లు మరియు గృహాలంకరణ వస్తువులు వేలంలో గలవు.

జె. మూసా & సన్స్

ఆక్షనీర్స్, ఫోన్: 5111.



అమెరికన్ బాలలకు తాము పంపుతున్న బహుమానాలను రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్‌కు చూపుతున్న ఇండియన్ బాలలు, చిత్రంలో గాంధీటోపి ధరించిఉన్నాయన వీరేంద్ర అధీయ.

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఆదివారం, ఫిబ్రవరి 22

ఉ॥ 6-30 సుప్రభాత్ (రి), 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 సుప్రభాతమ్ సంస్కృత కార్యక్రమము (మద్రాస్ నుండి రిలే), 7-30 బాలమురళీకృష్ణ మేళ రాగ కీర్తనలు (విజయవాడ నుండి రిలే) 7 45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 వయొలిన్: నీలయవిద్వాంసుడు, 8-45 పిల్లలకొత్త ఉర్దూ పాటలు, 9-00 పిల్లల కార్యక్రమము (ఉర్దూ), 9-30 శాన్‌పేన్ ఉత్సవము (ఢిల్లీనుండి రిలే) 12-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ (రి), 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము ప్రశ్నావళి మీదుగోరిన పాటలు ఇష్టాగోష్ఠి మంగళం, 1-30 సువందా ప్రభాత్: భజన్, గీత్, 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్ [రి]. 2-15ఉ-వా, 2-20 బాలవినోదం పిల్లల కార్యక్రమము రారండోయ్ నూరుగురుకొడుకులు నాటిక బాలవేదిక పాటనేర్చుకోండి ఉత్తరాలు పుట్టినరోజులు వీడింపాం, 3-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 'నగరబాడి' కుడుములు, ఇడుములు రూపకము కళ్ళున్నకబోది కథానిక లలిత్‌సంగీత్ (ఎ.రి), 7-00 తె-వా, 7-15 కన్నడ మున కార్యక్రమము, 7-20 రేడియో వార్తావాహిని [విజయవాడనుండిరిలే] 7-40 చిత్రసీమ [రి]. 8-00 పద్మా గోపాలకృష్ణన్, 8-30 ఢిల్లీనుండిరిలే, 8-45 సుగమ్ సంగీత్ (రి), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆంధ్రదేశపు జానపద గీతాలు (విజయవాడనుండి రిలే), 9-50 సుగమ్‌సంగీత్ [ఎ.రి], 10-00 "భక్తిరంజని"(విజయవాడనుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

42 02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 [తరువాయి]

9-00 పద్మా గోపాలకృష్ణన్, 9-30 ప్రసార సమాప్తి.

30.63 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 వీణ నిలయ విద్వాంసుడు 2-20 హైదరాబాదు ఎ వలె, 3-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

30 14 మీ (4998 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, కోడూరు ఫల పరిశ్రమ కేంద్ర కృషి రూపకము ప్రకటనలు, దరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము కృషివలునిలేఖలు 7-30 హైదరాబాదు ఎ వలె, 9-15 పర్వతనేని వీరయ్య చౌదరి పదం (ఎ.రి), 9-30 హైదరాబాదు ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రోదయము ప్రసారవిశేషాలు, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 సుప్రభాతమ్ సంస్కృత కార్యక్రమము (మద్రాస్‌నుండి రిలే), 7-30 బాలమురళీ కృష్ణ మేళరాగకీర్తనలు 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి చిన్నపిల్లల కార్యక్రమం, 9-00 ప్రసారసమాప్తి

మ॥ 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము (హైదరాబాద్‌మండి రిలే); 1-30 మధురమణి అయ్యర్ [రి] 1-50 తె-వా, 2-00 లలిత సంగీతం (ఎ.రి), 2-20 బాల వినోదం పిల్లల కార్యక్రమము [హైదరాబాదునుండి రిలే]. 3-00 ఎం ఎ. వేణుగోపాల్ [తిరుచ్చినుండి రిలే], 4:00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రేడియో వార్తావాహిని, 7-40 లలిత సంగీతం జి వి భరద్వాజ్, 8-00 టి ఎం.త్యాగరాజన్ (ఎ రి), 8-30 ఢిల్లీనుండి రిలే 8-45 పెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ [రి], 9-00 అం-వా, 9-15 లలితసంగీతం జి వి భరద్వాజ్, 9-30 ఆంధ్రదేశపు జానపద గీతాలు సమర్పణ నేదునూరి గంగాధరం, 9-50 ఉభయ కుశలోపరి, కోతల ఉత్తరాలకు జవాబులు, 10-00 భక్తిరంజని, 10 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

అమెరికన్ బాలలకు భారతీయ బాలల జన్మదినోత్సవ కానుకలు

బొంబాయి, ఫిబ్రవరి 20

భారతీయ బాలలు అమెరికన్ బాలలకు పంపుతున్న 2000 జన్మదినోత్సవ కానుకలు ఏప్రిల్ మధ్యభాగంలో వాషింగ్టన్ చేరగలవని ఈ పథకం నిర్వహిస్తున్న "పేర్ యువర్ బర్తుడే" ఫౌండేషన్ ఇక్కడ ప్రకటించింది.

పత్రికా రచయిత వీరేంద్ర అధీయ అధ్యక్షతన భారతదేశంలోనివివిధ నగరాలలో ఈబొమ్మలు వగైరా కానుకలు సేకరించబడినవి ఆయన అమెరికా సందర్శించి ఫిలడెల్ఫియా మహిళ శ్రీమతి ఇరా జె. హెల్లర్ సూచించిన లాభాపేక్ష రహిత అంతర్జాతీయ సుహృద్భావ సంస్థ కార్యకలాపాలను పరిశీలించిన పిమ్మట దీని పథకంతో శ్రీ అధీయ ఆ పథకానికి అంకితార్పణ జరిపారు.

ఆ కానుకలన్నీ బొంబాయినుంచి అమెరికాకుపంపబడగలవు అనిప్రిల్ 14 వ తేదీ ప్రాంతాన వాషింగ్టన్ చేరగలవు.

ఈపథకంవల్ల భారతీయ బాలలు, ప్రభుత్వం చూపిన ప్రత్యేకశ్రద్ధకుగాంచి "ముగ్ధురాలనై పోయినాను" అని శ్రీమతి హెల్లర్ అన్నది. ముఖ్యంగా తమ ఫౌండేషన్ సూచన లేకుండానే ఖండాంతరాలలో ఈబహుమాన పథకం పనిచేయటం తనకు మరింత ఆనందాన్ని చేకూర్చిందని కూడా ఆమె చెప్పింది.

ఇతర దేశాల బాలలకు కొన్ని బహుమానాలు పంపుతూ అమెరికా నుంచి కొందరు బాల రాయబారులను పంపటంలో ఈసంస్థ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నది అమెరికన్ ఫౌండేషన్ కాక మరో దేశం ఈ విధమైన కార్యకలాపాలలో పాల్గొనటానికిదే మొట్టమొదటిసారి ఈబహుమాన వినిమయ కార్యక్రమంలో పాల్గొనేటందుకు ఒక బాల రాయబారిని ఎన్నుకొంటున్నామని భారతీయ అధికారులు తెలియపరిచారు. ఇంకా ఆపేరు ప్రకటించబడలేదు. ఈ విషయమై తన కేమీ సమాచారం అందలేదని ఏప్రిల్ 14 వ తేదీ వాటికి ఈ ఎన్నిక పూర్తయి భారత బాల రాయబారి అమెరికాకు పంపబడగలదని తాను అనుకొంటున్నానని శ్రీమతి హెల్లర్ అన్నది

ఉర్దూభాష ప్రాధాన్యం

సాయం కళాశాల ఉర్దూ సారస్వత సమితి వార్షికోత్సవంలో శ్రీ మందుముల ప్రసంగం

హైదరాబాద్, ఫిబ్ర 20

సాలార్‌జంగ్ హాలులో రాజా మంత్రి శ్రీ మందుముల నరసింగరావు అధ్యక్షతన హైదరాబాద్ సాయంకళాశాల-ఉర్దూ సారస్వత సమితి వార్షికోత్సవము 18వ తేదీ సాయంత్రం జరుపబడినది.

శ్రీ రఫి యొద్దీన్ అహ్మద్ (సమితి అధ్యక్షులు) తమసమితి వార్షిక కార్యక్రమముల నివేదికను వినిపించిరి.

శ్రీ నరసింగరావు తమ ఉపన్యాసమునందు "ఉర్దూభాష" ఘనతను పొగిడి దానిలో ఒక మార్దవము ఉదాత్త గుణము కనిపించునని యు, 'ఉర్దూ' ఒక ప్రత్యేకజాతికి, తెగకు సంబంధించినదికాక, అది ఆశాలములో ఉమ్మడిగా సైనికుల ఉపయోగార్థము కల్పించబడిన భాషయనీ, రోగా వేటికిని మన దేశమువందలి యే ఇతర ప్రాంతమువైనను ఉర్దూ మాట్లాడనేర్చిన వ్యక్తి తనవని ప్రక్రమముగా అరుపుకొని పోవచ్చని బహుప్రదేశ పర్యటన తరువాత తమ అనుభవమును చెప్పుచున్నామని యనిరి

'ఉర్దూ' మాతృభాషగా కలిగిన హైదరాబాద్‌లోని విద్యార్థులు ఈ రోజుల్లో తెలుగు తప్పనిసరి నేర్చుకొనవలసిన ఆవశ్యకత గమనించవలెనని యు, మన రాష్ట్రమున తెలుగు భాషకు చాలా ప్రాముఖ్యం కలదనియు, ఒక వ్యక్తి నేడు తనకు ఉపయోగకరమగు ఎన్నిభాషలు నేర్చినా అంత మంచిదనియు, మన భారతీయులకు బహుభాషా నైపుణ్యతలు కావడం చాలా సులువైన విషయం కావున, అవకాశములను వినియోగించుకొని విద్యార్థులు వివిధ భాషలను నేర్చుకొనవలెననియు చెప్పిరి.

తాము జీవితాంతం విద్యార్థిగా ఉండాలనే ఆపేక్షను తెలియనరుస్తూ నిజంగా ఆలోచించిచూస్తే ప్రతి మానవుడూ జీవితాంతం ఒకవిధంగా విద్యార్థియే యనియు అని ఈ సాయంకళాశాల విద్యార్థులకు జాహ్యజీవితపు అనుభవమూ, చదువూ, రెండూకలసి లభిస్తున్నవనీ, కాబట్టి ఇతర విద్యార్థుల కంటె వీరుకొంత అదృష్టవంతులనియు, అనుభవమే-గొప్పచదువనియు అన్నిటికంటే ముఖ్యం మానవుడిలో క్రమంగా హృదయ పరిణామం, మనోవికాసం కల్గుటము ముఖ్యమనీ ఈకళాశాల విద్యార్థుల పురోభివృద్ధికై దీవిస్తూ ముగించారు

శ్రీసయ్యద్ నవాబ్ హుసేన్ కృతజ్ఞతలను తెలుపుకొన్నారు.

సంగీత కాలక్షేపంతో సభ ముగిసినది.

పసందైన 14 వ సంయుక్త వారం।



ప్రతి కుటుంబం చూచి తీరవలసిన ప్రబోధాత్మక చిత్రం

ప్రేక్షకులనాందపరచు అత్యుత్తమ వినోదరస కథావస్తువు

అన్నపూర్ణా వారి

'మాంగల్యబలం'

ప్యాలెస్ హైదరాబాద్. అజంతా సికింద్రాబాద్. రామా వరంగల్.

ఆటల సమయాలు: 2-30, 6-15, 9-30 గం॥

(Trupix) (సదయుగ రిలీజ్)

పసందైన 10 వ వారము.

Cecil B De Mille's

THE TEN COMMANDMENTS

నేడు 2 ఆటలు: 5-0 మరియు 9-15 గం॥

PLAZA - ప్లాజా

Secunderabad, సికింద్రాబాద్.

(Nima) ఫోన్ 6555.

నేడే చూడండి.

వినోదా వారి

* దేవదాస్ * (తెలుగు)

(కొత్త కాపీ)

శా॥ నాగేశ్వరరావు, రంగారావు, సి. ఎస్. ఆర్. పావిత్రి లలిత

రహత్ మహల్- ముషీరాబాద్.

ఆటలు 2-30, 6-0 మరియు 9-30 గం॥

(Nima) ఉదయ శ్రీ విడుదల

4 వ సంయుక్త వారము

మహత్తర భక్తిరసమైన ఉత్తమ పౌరాణిక చిత్రము

"సంపూర్ణ రామాయణం"

(తెలుగు)

నటీనటులు: పద్మిని, ఎన్. టి. రామారావు, శివాజీగణేశన్, జి. వరలక్ష్మి ఎమ్, ఎన్. రాజమ్, నాగయ్య, సంధ్య, కన్నాంబ,

దర్శకత్వం: సోము. సంగీతం: ఎమ్ ఎ. వేణు.

దీపక్ & రాజేశ్వర్

హయిద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు 3-0, 5-30, 9-15 గం॥

మరియు రాజరాజేశ్వరి - వరంగల్.

(Trupix) సమీరా విడుదల

అద్భుతమైన 6 వ వారము

విజయా ప్రొడక్షన్సు

అప్పుచేసి పప్పుకూడు

[తెలుగు]



సాగర్

హైద్రాబాద్.

ఆటలు 2-15, 6-0 & 9-30 గం॥

ప్యారడైజ్ - సికింద్రాబాద్.

ఆటలు 2-30, 6-15 & 9-45 గం॥

మార్కండేయ-వరంగల్. భారత్‌టాకీస్-మహబూబ్‌నగర్.

(Trupix) (విజయ విడుదల)

ఇంపైన 4 వ సంయుక్త వారము

కుటుంబములతో చూచిఆనందించండి!

ప్రభాత్- హైద్రాబాద్.

చిత్రా - సికింద్రాబాద్.

3 ఆటలు. 2-30, 6-0 & 9-30 గం॥

లక్ష్మి - వరంగల్

Bahar)

రెండు గొప్ప లాభాలు



మెట్రిక్ విధాన తూకాలు, కొలతలకు మార్పువల్ల మనకు రెండు ప్రధాన విధాలలో లాభిస్తుంది మన దేశంలో ప్రస్తుతం అనుసరింపబడుతూన్న నానా పద్ధతుల మూలాన కలుగు కలతలు, నష్టాలూ • అంతరిస్తాయి



అంతర రాష్ట్రీయంగా అనుసరింపబడుతూన్న ఒక పద్ధతిని మనమూ వాడకంలోకి తెగలుగుతాము. మెట్రిక్ పద్ధతిని ప్రపంచమంతటా గల అన్నిదేశాలూ అంగీకరించాయి.

ఈ ద్విముఖోద్దేశ పద్ధతిని సాధించడానికి తొలిమెట్టుగా ఇది మనదేశంలో ఏర్పుకొన్న కొన్ని కొన్ని రాష్ట్రప్రదేశాలలోనూ, పరిశ్రమలలోనూ ఇదివరకే ప్రవేశపెట్టబడి యున్నది.



మెట్రిక్ పద్ధతి

సులభతరం చేయడానికి ఏకరీతి వాడకానికి

DA 50/438

భారతీయ ప్రభుత్వము వారిచే ప్రచురించబడినది.

అధికారులు, అనధికారుల బాధ్యతలు

సమన్వయమై కలిసి కట్టుగా పనిజరిగితేనే దేశాభ్యున్నతి సాధ్యమనిప్లానింగ్‌మంత్రి ఉద్బోధ

[స్వ. వి.]

గుంటూరు, ఫిబ్ర 20

"సమాజాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో అధికారులు అనధికారులు తమతమ పాత్రలను స్పష్టంగా అర్థంచేసుకొని తరతమ భేదాలను విస్మరించి, లక్ష్యసిద్ధికై కలిసికట్టుగా పనిచేయాలి- కార్యక్రమాలను అనుబంధపరచటం అధికారులపని ఏ పనులు చేయాలి వేటికి ప్రాధాన్యం ఇవ్వాలి, అనే విషయాలను ఆలోచించటం అనధికారులపని. అధికారఅనధికారుల మధ్య సాన్నిహిత్యం పెంపొంది ఎవరికి కార్యతలను వారు నిర్వహిస్తే తప్ప సమాజం ఏ రంగంలోనూ ముందుకు పోజాలదు" అని ఆంధ్ర ప్రదేశ్ ప్లానింగుమంత్రి శ్రీ వి. బి. రాజు గుంటూరుజిల్లా ప్లానింగు సెమినార్‌కు ప్రారంభోత్సవం చేస్తూ ఉద్ఘాటించారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎ. హాలీం స్వాగత వచనాలు పలికారు.

మంత్రి శ్రీ వి. బి. రాజు మాట్లాడుతూ సమాజాభివృద్ధి కార్యక్రమం ఈనాడు బ్రహ్మాండమైన ఉద్యమంగా తయారయిందనీ, ఈ ఉద్యమం విజయానికి ప్రజలే నాయకత్వం వహించి కృషిచేయాలనే ఉద్దేశంతో తగిన శిక్షణగూడా ఇవ్వబడుతున్నదనీ, ఆ నాయకత్వం ఆదేది అనాదిలోనే తీసుకొనితీరాలని పని జరుగుతున్నదనీ పదయినప్పటికి అధికారం వికేంద్రీకరణ, ప్రజాస్వామికీకరణ ఇవి అమలుజరుగటం ఆ పనికి దోహదం గల్గించటానికే అని అన్నారు.

అధికారులు ప్రజలకు నాయకత్వం వహించటానికి పూనుకొన్నా, అనధికారులు అధికారుల పాత్రను వహించటానికి పూనుకొన్నా ప్రమాదకరమని, పటిష్ఠంగా ప్రజాస్వామ్య వ్యవస్థ కొనసాగాలనే ప్రభుత్వం ఈనాడు కృషి చేస్తున్నదనీ ఆయన అన్నారు

భవిష్యత్తులో 'బ్లాకు' అనేది అభివృద్ధికి కేంద్రం కాగలదనీ, ఒక యూనిట్‌గా రూపొందగలదనీ, అందుకని ప్రజలు బ్లాక్ మనస్తత్వాన్ని అలవరుచుకోవాలనీ మంత్రి కోరారు

గతంలో కాలూకాలీ బోర్డులు జిల్లా బోర్డులు కొంతవరకు మంచి పనిని సాధించగల్గినా, ప్రస్తుతం వాటి అవసరం అంతగాలేదని, వాటి స్థానంలో జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు ఏర్పడినవనీ వాటికి అధికారులు నాయకత్వం వహించేదులు వాటి బాధ్యతలను, అవి వహించవలసిన పాత్రలను తెలియజేయాలనీ, అధికారులు కేవలం పరిపాలనా రంగంలోనే ఇమిడియుండక అభివృద్ధి పథకాల అమలునకు కావలసిన సాంకేతిక విజ్ఞానాన్ని గూడా అలవరుచుకోవాలని మంత్రి సలహాఇచ్చారు.

జిల్లా ప్లానింగు ఆఫీసరు శ్రీ ఎల్. మాల కొండయ్య వందన సమర్పణ గావించారు.

మధ్యాహ్నం శ్రీ వి. బి. రాజు గుంటూరునుండి బయలుదేరి లేమల్లె గ్రామం వెళ్ళారు. అక్కడి పథకం జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వున్నవ చెంచయ్య అధ్యక్షత వహించారు. శ్రీ మంతెన వెంకటరాజు, ఎం. ఎల్. ఏ. శ్రీ అలపాటి వెంకట్రామయ్య ఎం. ఎల్. ఏ శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ యం. యల్. సి గారల చిత్రపటాలను మంత్రి శ్రీ వి. బి. రాజు ఆవిష్కరించారు.

ఆ సభలో ప్రసంగిస్తూ మూడవ పంచవర్ష ప్రణాళిక ఆఖరయ్యేనాటికయినా ఆహారోత్పత్తిని ఇప్పటికన్నా రెండురెట్లు ఎక్కువచేయాలనీ కనుక ప్రజలందరు సమైక్యతతో నిలబడి కృషిచేయాలని అన్నారు. శ్రీ టి. పరమయ్య వందనసమర్పణ గావించారు.

లేమల్లె గ్రామంలో వేమండల కాంగ్రెస్ భవనానికిమంత్రిప్రారంభోత్సవం చేశారు, ఉంగుటూరురోడ్డులో ప్రారంభోత్సవం గావించారుకూడా

తుళ్ళూరుగ్రామంలో విద్యుద్దీపాలకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు- తత్సందర్భంలో జరిగిన సభకు శ్రీగణపా రామస్వామిరెడ్డి ఎం. ఎల్. ఎ. అధ్యక్షత వహించారు

పంచాయతీవారు చివరి పత్రాన్ని సమర్పించారు-

మంత్రి బలుసుపాడు గ్రామంలో హరిజనశాలికి శంకుస్థాపన గావించారు- గాంధీ, నెహ్రూ, బోస్, పొట్టి శ్రీరాములుగారల విగ్రహాల ప్రతిష్ఠాపన జరిగింది.

—...

పత్రికా వార్తల్ని నమ్ముకొని . . .

పశ్చిమబెంగాల్ శాసన మండలి వాయిదా కథ

కలకత్తా, ఫిబ్ర 20

ఈ ఉదయం గౌరవనీయ సమయానికి పశ్చిమబెంగాల్ శాసనమండలి సమావేశమయినప్పుడు ప్రభుత్వపక్షంవారు ఒక్కరుకూడా హాజరుకానందున పదినిముషాలు వాయిదా వేయబడ వలసి వచ్చింది- శ్రీ శశాంక శేఖరసన్యాల్ [వ] ప్రభుత్వపక్షం హాజరైన్యరూపానివిషయం అర్థమయ్యే దృష్టికితెచ్చారు. నేడువత్రికల్లో సమావేశ సమయం రకరకాలు ప్రకటింప బడిందనీ బహుశా ఆ పత్రుల ఆ ప్రకటనలు చూసుకొని పొరబడ్డారేమోఅని అర్థమవుతుందనీ నీతికి మార ఘటర్జీఅన్నారు- అయితే పత్రికల వార్తను బట్టి మీరు నిర్ణయిస్తారా అని శ్రీ సన్యాల్ అడుగగా లేదని శ్రీ ఘటర్జీ చెప్పారు- శ్రీ సన్యాల్ ప్రభుత్వ పక్ష పత్రులు సభవాయిదా సమాచారంచెప్పాల్సి ఉందని పేర్కొన్నారు-

—

దక్షిణాది నదుల విద్యుదుత్పాదక శక్తి

68 మిలియన్ కిలోవాట్లని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

కృష్ణా గోదావరీనదుల ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి ఉత్పాదక శక్తులను గురించి ప్రత్యేకం తెలియదుగానిదక్షిణాదిలో బంగాళాతంలోకి చేరే నదులన్నింటినీ వినియోగించు కుంటే 68 మిలియన్ కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదని అంచనావేసినట్లు కేంద్ర ఇరిగేషన్-పవర్ శాఖ మంత్రి శ్రీ కైసుఖ్‌లాల్ హాథీ నిన్న లోకసభలో ప్రకటించారు

బ్రహ్మపుత్రానది (భారత భూభాగంలోనిది) వల్ల 188 మిలియన్‌లో వాట్ల విద్యుదుత్పాదన జరుగగలదని కూడా ఆయన తెలిపారు.

వీలున్నచోట్ల అన్నినదుల్ని కాలువలతో కలుపాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు డిప్యూటీ మంత్రి అన్నారు.

భాక్రానంగల్ ప్రాజెక్టు

సాగు అయిన భూమి వివరాలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 20

"1958 59వ సంవత్సరంలో 1958 డిసెంబరు వెలాఖరు వరకూ భాక్రానంగల్ ప్రాజెక్టు క్రింద దాదాపు 16,80 116 ఎకరాల భూమికి నీళ్ళవు నీరు లభించినవి 1957-58 వ సంవత్సరంలో ఈ ప్రాజెక్టుద్వారా సేద్యపు నీటి సౌకర్యం లభించిన భూముల విస్తీర్ణం 14 ౬2,000 ఎకరాలు"

రాజ్యసభలో శ్రీ రామ్ సహాయ్ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం చెబుతూ, కేంద్ర ఇరిగేషన్, విద్యుత్‌శాఖ ఉపమంత్రి, శ్రీ కైసుఖ్‌లాల్ హాథీ పై విషయం తెలియజేశారు,

ఈ ప్రాజెక్టుపై 1958 వ సంవత్సరాంతం వరకూ 1 41,87,98 058 రూపాయలు ఖర్చు అయిందనీ ఆ మొత్తంపై వడ్డీ 21 62 18,77, రూపాయలనీ కూడా ఉపమంత్రి తన సమాధానంలో వివరించారు.

—

భారతదేశపు స్టర్లింగు నిలవల పెరుగుదల

న్యూఢిల్లీ, ఫిబ్ర 20

భారతదేశపు స్టర్లింగు నిలవలు 1959 ఫిబ్రవరి 18వ తేదీవాటికి అంతకు ముందు వారంకంటె రు- 15.4 కోట్లు పెరిగాయి- 1959 ఫిబ్రవరి 6వ తేదీ వాటికి వున్న స్టర్లింగు నిలవలు రు- 1937 కోట్లు. ఈనెల 13వ తేదీ వాటికి యీ మొత్తం రు- 2 61 కోట్లకు పెరిగింది భారతదేశానికి చేయదగు ఆర్థిక సహాయ పరిశీలనకు ప్రణాళికా సంఘానికు గత ఆగస్టులో యేర్పాటు చేసిన సమావేశంలో విరిచిన సిఫారసుల నిమిత్తం ముమ్మందు తిరిగి యివ్వవలసిన దానికింద భారతదేశానికి రు-18 88 కోట్లు (10 మిలియను పౌనులు) లభించడం వల్లనే ఇప్పుడు ఈ పెరుగుదల ఏర్పడింది-

ప్రతి ఇంటికీ వెళ్ళి వోట్లు కావాలనుచేసే కార్యక్రమం అనుసరించి స్థానిక వార్డులను, వాటి సరిహద్దులను మ్యాపులో పరిశీలిస్తున్న కార్మిక ఉద్యోగులను కుడి పక్క చూడవచ్చు. వోటరును స్వయంగా కలుసుకోవడం ఎడమ ప్రక్క చిత్రంలో గమనించవచ్చు

అమరావతి విశ్వవిద్యాలయం

శ్రీ మంతెన వెంకట్రాజు ప్రతిపాదన

అమరావతి, ఫిబ్ర 20

అమరావతి గ్రామంలో రాష్ట్ర ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజు గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు శ్రీ మంతెన వెంకటరాజు అధ్యక్షతన ఇక్కడ జరిగినసభలో ఆయన మాట్లాడుతూ, విద్యావంతులైన వాళ్ళం ఇతరులకు ఏ విధంగా సహాయపడుతున్నామో ఎవరికి వారు ప్రశ్నించుకోవాలని, విడివిడిగా ఆలోచించే ప్రవర్తన తొలగిపోవాలని, సమష్టిగా పూనుకొంటే తప్ప ఈ వాడు మనం తలపెట్టిన సమాజాభివృద్ధి కార్యక్రమం విజయవంతం గాదనీ అన్నారు. సభాధ్యక్షులు శ్రీ మంతెన వెంకటరాజు మాట్లాడుతూ ప్రజలు కొన్ని లక్షలు విరాళాలిస్తే, తాము గూడా కష్టపడి కొన్ని లక్షలు సమాలుచేసి "అమరావతి విశ్వవిద్యాలయం" అను పేర ఒక విశ్వవిద్యాలయాన్ని స్థాపించగలవని అన్నారు. అనంతరం మంత్రి దిడుగు గ్రామంవెళ్ళి అక్కడ ప్రాథమిక పాఠశాలకు ప్రారంభోత్సవం చేశారు శ్రీ దిగురుపాటి వారాయణరావు పంచాయతీ తరపున వినతిపత్రం సమర్పించారు.

—

ఎన్నికల ఖర్చుతగ్గింపు

తీవ్రంగా ఎన్నికల కమిషన్ ఆలోచిస్తున్నదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

ఎన్నికల ఖర్చుల్ని సాధ్యమైనంతమేరకు తక్కువ చేయాలని ఎన్నికల కమిషన్ ఆలోచిస్తున్నట్లు యీ వేళ లోకసభలో న్యాయశాఖఉపమంత్రి శ్రీ ఆర్. ఎం హజర్నవీస్ తెలిపారు.

శ్రీ ఉస్మాన్‌అలీఖాన్ ప్రశ్నకాయన జవాబిస్తూ మొదటి జనరల్ ఎన్నికల్లో ఖర్చు ఓటరుకు 48 ఆణాలని తేలిందనీ రెండో జనరల్ ఎన్నికల్లో ఆ ఖర్చు పనానికి తగ్గిందనీ యీ సారి ఇంకా తగ్గేలవాళా బున్నాయనీ శ్రీ హజర్నవీస్ అన్నారు.

గ్రామాల్లో పంచాయత్‌లు ముద్రించు బాటిని వినియోగించుకోడం, చేతి వర్తక పద్ధతి మల్టిగ్రాఫింగ్ ద్వారా ఓటర్ల జాబితాల ముద్రణ ఖర్చు తగ్గించడం, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు వ్యయం తగ్గేట్లుచూడడం, ఎన్నికల నిర్వహణకు అవసరమయేవ్యక్తులు సామ గ్రులమీద ఖర్చు తగ్గేట్లు ఆలోచించడం- ఇవన్నీ ఎన్నికల కమిషన్ దృష్టిలో ఉన్నాయట.

హిందీ టైపురైటర్లు

కొత్త కీబోర్డుల్లో హిందీ టైప్ రైటర్ల నిర్మాణానికి వీలైనవిధిని అనుసరించే విషయంలో నిర్ణయాలు తీసుకొనేందుకు త్వరలో కామన్ రాష్ట్రాల విద్యామంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు విద్యామంత్రి శ్రీ మాలి ఒక ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు లిపి విషయం తేల్చితే కామర్స్- పరిశ్రమలశాఖను ఇక ఉత్పత్తి విషయంలో కృషిసాగించవలసిందిగా కోరవచ్చునట 1958 లో యు పి ప్రభుత్వం ఒక సమావేశం ఏర్పాటుచేసిన తీసుకున్న నిర్ణయాలను కేంద్రం ఒప్పుకుంది కాని తిరిగి 1957 లో యు పి ప్రభుత్వమే మరోసమావేశం జరిపి అనిర్ణయాల్ని మార్చిందని ఆయన అనుబంధప్రశ్నలకు జవాబిచ్చారు

అమ్మకంపన్ను వ్యవహారం

కొన్నివస్తువుల ఎగుమతుల్ని ప్రోత్సహించే నిమిత్తం వాటిని అమ్మకం పన్ను విధింపునుండి తొలగించాలన్న అభిప్రాయాన్ని కేంద్రంపదులుకుందని నేడు లోకసభలో డిప్యూటీ ఆర్థికమంత్రిణి శ్రీమతి తారకేశ్వరి పిన్హా తెలిపారు. ఆయా వస్తువులపై అమ్మకం పన్ను తొలగింపువల్ల వచ్చే నష్టాన్ని భర్తీచేయాల్సిందిగా కొన్ని రాష్ట్రాలు కేంద్రాన్నే కోరినందున ఆ అభిప్రాయం విరమించుకోవాల్సి వచ్చిందని తెలుపబడింది

—

గోవధనిషేధ శాసనం

పి సి సి. అధ్యక్షునికీ, స్పీకర్‌కు విజ్ఞప్తి

హైద్రాబాద్, ఫిబ్రవరి 20

ప్రస్తుత అసెంబ్లీ సెషన్‌లో నే గోవధ నిషేధం బిల్లును ఆమోదించేట్లుశ్రద్ధవహించవలసిందిగా గోరక్షా సమితి కన్వీనర్ ఒక ప్రకటనలో పి సి సి అధ్యక్షుడు శ్రీ పి రంగారెడ్డికి, రాష్ట్ర శాసనసభ స్పీకర్‌కు విజ్ఞప్తిచేశారు గ్రీకంపారి అసెంబ్లీ సెషన్ సందర్భంగా పి సి సి. అధ్యక్షుడు ఒక బహిరంగ సభలో గోవధ నిషేధ శాసనం త్వరలో కాలివవడగలదని హామీ ఇచ్చాంనీ దానికై స్వామీరాంచంద్ర వీర్ ప్రాయోపవేశం మానివారనీ ఆమాట నిలబెట్టుకోవాలనీ యీ ప్రకటనలో పేర్కొనబడింది-

క్రమశిక్షణకు విద్యార్థులు దూరంకారాదు

ముఖ్యమంత్రి ఉద్బోధ

హైద్రాబాద్, ఫిబ్ర 20

ఏమైనాసరే క్రమశిక్షణ మండకైదొంగకుండా ప్రవర్తించవలసిందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న సాయింత్రం హనన్‌రాం భగవాన్ దాస్ సైన్స్‌కళాశాలోత్సవంలో ప్రసంగిస్తూ విద్యార్థుల నుద్బోధించారు- ఉన్నతాదర్శాల్ని పెట్టుకొని వాని సాధనకై కృషిచేయాల్సిన వారు విద్యార్థులని ఆయనఅన్నారు.

ఈవాడు క్రమవ్యతిరేకంగా చట్టవిరుద్ధంగా ప్రవర్తించడం ఒకఫ్యాషన్ అయిపోయింది దీనివల్ల జీవితానికి లాభం ఏమీఉండదు, ఈ పద్ధతి మారవలసిన అవసరంఉంది అని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రిన్సిపాల్ శ్రీ వంశీధర విద్యాలంకార్ చదువుకుంటు సంపాదించుకోగల కొత్తవిద్యావిధానం అవసరమని సూచించారు వైస్ ప్రిన్సిపాల్ శ్రీ సి. వి రామకృష్ణరావు స్వాగతోపన్యాసంచేశారు

విద్యార్థి యూనియన్ కార్యదర్శి శ్రీ మల్లికార్జునరావు నివేదిక సమర్పించారు

....—

నగరానికి శ్రీ గోలి శంకరయ్య ఆగమనం

హైద్రాబాద్, ఫిబ్ర 20

ఆహారధాన్యాల ధరల తీవ్రతను గురించి యీ మధ్య నెల్లూరులో 11 దినాల నిరశన వ్రతానికి పూనుకొన్న శ్రీ గోలి శంకరయ్య కాంగ్రెసు వాది- దక్షిణ రాష్ట్రాల్ని పర్యటనచేస్తూ హైద్రాబాద్ వచ్చారు ధరల తీవ్రపరిస్థితుల్ని గురించి తెలియజెప్పేనిమిత్తం ఆయనఈపర్యటన పాగిస్తున్నారు వీరి నిరశనవ్రతం పందర్భంగానే నెల్లూరులో కాల్పులు సంభవించాయి

నేడు శ్రీ గోలిశంకరయ్య వివిధ ప్రజాలకుచెందిన కాంగ్రెస్ సభ్యుల్ని కలిశారు

ఆయన విడివిడిగా రాష్ట్ర మంత్రుల్ని కూడా కలిసి మాట్లాడి వందిగొండకు వెళుతారు-

....—

కేశవ మెమోరియల్

హైస్కూలు వార్షికోత్సవాలు 21వ తేదీ సాయంత్రం 5-15లకు పాఠశాల ఆవరణలో రాష్ట్రగవర్నర్ శ్రీ భీమసేనసచార్ అధ్యక్షతన జరుగుతాయి-

—

బందరునియోజకవర్గం

కాంగ్రెస్ అభ్యర్థి ఏర్పాటుకు చర్చలు

హైద్రాబాద్, ఫిబ్ర 20

మచిలీపట్నం నియోజకవర్గంనుండి జరుగవలసి ఉన్న ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిని నిర్ణయించేందుకు పి సి సి అధ్యక్షుడు శ్రీ పి రంగారెడ్డి 24వతేదీన మచిలీపట్నం వెళ్ళుతున్నారు. తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రదేశ్ ఎన్నికల కమిటీ సభ్యుడునగు శ్రీ పల్లంరాజు కూడా వెంటఉంటారు.

స్థానిక డి సి సి మండల ప్రతినిధులతో సంప్రదించినపిమ్మట నిర్ణయించబడే కాంగ్రెస్ అభ్యర్థి పేరును మార్చి 1న గాంధీభవన్‌లో జరిగే ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశంలో ప్రకటిస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లోని మాచ్‌ఖండ్ ప్రాజెక్టు

విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని గూర్చి లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 20

ఆంధ్రప్రదేశ్‌లోని మాచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు యొక్క ఉత్పత్తి సామర్థ్యం 1958 సంవత్సరాంతానికి 61 000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి అని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ ఉపమంత్రి శ్రీ కైసుఖ్ లాల్ హాథీ లోకసభలో శ్రీ జాగారెడ్డి, శ్రీ రామం గార్లు అడిగిన ఒకప్రశ్నకు లిఖితపూర్వకంగా యిచ్చిన జవాబులో తెలియచేశారు

టర్బైన్‌లను నెలకొల్పేపని ఒక్కొక్కటి 31,250 కిలోవాట్లవిద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల మూడు అదనపు విద్యుదుత్పాదక యంత్రాలను నెలకొల్పే పని ప్రస్తుతం జరుగుతున్నదని యివిమూడూ పనిపారంభించినవాడు అదనంగా 63 750కిలోవాట్లవిద్యుచ్ఛక్తి లభించగలదనీ 1958 ఆగస్టువాటికి ఒకటి అక్టోబరువాటికి యింకొకటి 1959 ఫిబ్రవరివాటికి మూడవది నెలకొల్పడం పూర్తి కావలసి వున్నది కాని కొంతచిలంబన జరుగుతున్నదనీకూడా శ్రీ హాథీ తెలియజేశారు

శ్రీ జాగారెడ్డి, శ్రీ రామం గారలు అడిగిన మరొకప్రశ్నకు జవాబు చెప్తూ మాచ్‌ఖండ్‌కు 50 మైళ్ళు దిగువన గుంట్వాడవద్దనీ లేదువదిపైఒకమళ్ళింపు తూమును, ఎగువ నీరేరు జల విద్యుత్ ప్రాజెక్టు మొదటిదశలో అక్కడనుంచి యీ నీటిని రెండు గొట్టాల ద్వారా విద్యుదుత్పాదక కేంద్రానికి తీసుకెళ్ళి ఒక్కొక్కటి 60 వేల కిలోవాట్ల వంతున మొత్తం 120 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే రెండువిద్యుదుత్పాదకయంత్రాలకుఅందజేయబడుతుందని విద్యుత్ ప్రసారకంతంను వెలకొల్పడంతోసహా యీ ప్రాజెక్టునిర్మాణానికి 927 58 లక్షలు అనీ, ఎగువ నీరేరు పథకంలో మొదటి దశను జల విద్యుత్ వనరుల సలహాసంఘం ఆమోదించిందనీ ఆర్థికాంశాల పరిశీలన తరువాత ప్లానింగ్ కమిషన్ ఆమోదము గూడ లభించగలదనీ శ్రీ హాథీ తెలియజేశారు

27న "క్విట్ వర్క్ డే"

రాష్ట్ర ఉద్యోగుల సంఘాల సమష్టి కార్యాచరణ సమితి ప్రకటన

హైద్రాబాదు, ఫిబ్ర 20

"సమష్టి కార్యాచరణ సమితికి వివిధ జిల్లాశాఖా గ్రామకేంద్రాల నుండి వచ్చిన వార్తలమేరకు 27-2-59 వాడు జరుపబోయే కార్యవిరమణ ఉద్యమ సన్నాహాలు, చాలాచురుకుగా సాగుతున్నట్లు తెలియవచ్చినది ఉద్యోగులు ఈపాటికి సంతకాలుచేసి అందిచ్చిన విరమణ లేఖల సంఖ్య అమితోత్సాహ జనకంగా వుంది సే కమిటి సిఫారసులపట్ల వుద్యోగులు తమతీవ్ర అసమ్మతిని తెలుపడానికై 27-2-59 వాడు కార్యాలయాలకుపాఠశాలలకు వెళ్ళకుండా వుండటానికై పుట్టుకుపైవున్నారు కాని అక్కడక్కడ స్వార్థపరులైన కొందరు కార్యవిరమణ దినపత్రుద్యమం వాయిదా వేయ నిర్ణయించినట్లు తప్పుడు ప్రచారం సాగిస్తున్నారని మాకు తెలియవచ్చినది ఉద్యమం వాయిదా వేయడానికై వాతావరణం ఏదీ మాకు కనబడలేదు. కావున సత్యులెవరూదుష్ప్రచారాలకు లొంగక" క్విట్ వర్క్ డే ను విజయవంతంగా నిర్వహింప గలరని కోరుతున్నాం.

ఈ అవకాశాన్ని పురస్కరించుకొని హైద్రాబాద్ ఎన్. జి. ఓ. కేంద్ర సంఘానికి యితర వుద్యోగుల సోదర సంస్థలకు, ఈవుద్యమంలో పాల్గొని, తక్కువ వేతనాలుగలవుద్యోగుల జీవన పరిస్థితులను జాగురపరచడానికి ఇంకా దోహదం చేయవలసివిధంగా విజ్ఞప్తి చేస్తున్నాం మా యీ విజ్ఞప్తిని హృదయపూర్వకంగా స్వీకరింతురని ఆశిస్తున్నాం"

ముఖ్యార్ నామ రద్దు ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియజేయునదేమనగా మా సమష్టికుటుంబ వ్యవహారములు నడుపుటకు గాను శ్రీ వెంకటరెడ్డి వల్దు లింగారెడ్డి సాకిన్ ఉత్తరాసిపల్లి జిల్లా పాడునగరంగారిని ముఖ్త్యార్ అంగా రిజిష్ట్రి నెం. 281322 తేది 27 నవంబర్ 1954న నియమించితిమి ఇప్పుడు విభాగమయి సమష్టి బాధ్యత లేనందున శ్రీ వెంకటరెడ్డిగారి ముఖ్త్యార్ అంగా రిజిష్ట్రిని రద్దు పరుస్తున్నాను. ముందునుండి వారితోమాకు ఏలాటి సంబంధములేదని తెల్పుచున్నాను

ఇట్లు

శిర్గారెడ్డి వల్దు రాంరెడ్డి

ఉత్తరాసిపల్లి, జిల్లా పాడునగరం

నోటీసు

మా వాయన మిరియాల రామలింగయ్య పేరుతో ప్రకటించబడిన నోటీసులోని విషయములు అబద్ధములు. నా అన్న నరసింహారావు నా నోటీసుకు తను జవాబు ఇవ్వలేక మా వాయనపేరుతో నోటీసును యిప్పించినటుల నోటీసును చదివిన ప్రతివారికి తేలికగా తెలుస్తుంది. మా నాయనకు డెబ్బయి సంవత్సరములు దాటిపోయినవనియు మరియు మతి స్థిరముగా లేదనియు నరసింహారావు చాలామందిముందరపల్లికుగా యెన్నోసార్లు అన్నాడు, అంటూ వున్నాడు. నిజానికి మా వాయిన అశక్తత వలన స్వయం నిర్ణయంలేక నా అన్న నరసింహారావు, నా చిన్నమ్మ శ్యామలాంబ గారలకు లొబడి వాండ్లు యెట్లా చేయమంటే అట్లా చేయక తప్పని అశక్త పరిస్థితిలో వున్నాడు. మా కుటుంబానికి యెంత ఆస్తి వున్నదో స్వయముగా మా వాయన మరియు నరసింహారావుగార్ల సంతకములతో లిఖితపూర్వకమైన ఆధారములు కలవు. పంజులని జాయితీ, న్యాయములేక లాబూచీ, దురుద్దేశ్యములు కోర్టులో తేలగలవు. ఉస్మాన్ గంజులోని దుకాణము లో జరుగుతున్న మార్పులు నా యిష్టప్రకారముగాని లేక నాకు తెలిసిగాని జరుగుట లేదు వాని బాధ్యత నాకెంత మాత్రము లేదు.

ఇట్లు

మిరియాల దయాకరరావు

20-2-59

సెంట్రల్ రైల్వే నోటీసు

తి డౌన్ బొంబాయి, మద్రాస్ మెయిల్ ట్రైనులోని బొంబాయి సికింద్రాబాద్ థ్రీ టాప్‌లో రెండవ తరగతి సీట్లు పరిమిత సంఖ్యలో బొంబాయి విక్టోరియా టెర్మినస్ వద్ద రిజర్వుచేసుకొనుటకు 1959 మార్చి మొదటి తేదీనుండి సౌకర్యము కల్పించ జరుచున్నది ఇదేవిధంగా తి 94 అప్ సికింద్రాబాద్, రాయచూర్ పాసెంజరు మరియు 10 అప్ మద్రాసు బొంబాయి మెయిల్ ట్రయిన్లకు తగిలించబడు సికింద్రాబాద్, బొంబాయి, థ్రీ టాప్ లందు సికింద్రాబాద్ స్టేషన్‌లో రిజర్వేషన్‌కు సౌకర్యాలు కల్పించబడగలవు. ప్రస్తుతం అమలులో గల నిబంధనలు మరియు షరతులు అనుసరించే యీ రిజర్వేషన్‌లు జరుగుతవి

వేడే చూడండి

నాయిల్లు

తారాగణం.-

నాగయ్య, టి. ఆర్. రాజకుమారి, లింగమూర్తి.

రీగల్ టాకీస్

హైద్రాబాద్.

(Nima)

రచయితలకు

సూచన

మీరు పంపు వ్యాసములు గాని, వార్తలు గాని కార్యాలయపు వ్యక్తుల పేర పంపకూడదు ఎడిటరు, గోలకొండ పత్రిక, హైదర్‌గూడ, హైదరాబాదు అని మాత్రము వ్రాయవలెను.

మేనేజరు

గోలకొండ పత్రిక.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

టెండరు నోటీసు

దిగువ పేర్కొన్న పనికై పి. డబ్ల్యు. డి. కి చెందిన రిజిస్టర్డ్ కంట్రాక్టర్లు, ప్రసిద్ధివహించిన సంస్థల వద్దనుండి సీలుచేయబడిన టెండర్లు కోరబడుచున్నవి

వ నెం.	పని పేరు	కంట్రాక్టు మొత్తం సుమారు	కంట్రాక్టు వర్గము.	చలానా రూపంలో చెల్లించవలసిన బయానాధనం	పని పూర్తిచేయు కాలపరిమితి
		రూ.		రూ.	
1	ఎర్రగడ్డ క్షయ ఆసుపత్రిలో అడ్మినిస్ట్రేటివ్ బ్లాకు నిర్మాణము.	1,50,000	సివర్క్ కె. 2	8750	10 నెలలు

1 20-2-59 తేదీ పా॥ 3-30 గంటలవరకు టెండర్లు స్వీకరించబడును
2. 20-2-59 తేదీ పా॥ 4 గంటలకు దిగువ సంతకంచేసిన అధికారిచే టెండర్లు తెరువబడును
3. 9-2-59 నుండి 16-2-59 వరకు ఆఫీసు పనిచేయు రోజులలో, పనిచేయు వేళలలో రూ 12 - 24 లు చలానారూపంలో చెల్లించి రేట్ల షెడ్యూలు, స్పెసిఫికేషన్లతోసహా టెండరు ఫారములు పొందవచ్చును.
4 అగ్రిమెంటు తేదీయే మార్కవుట్ తేదీగా పరిగణించి, అగ్రిమెంటు సంతకంచేసిన తేదీనుండి 10 నెలలోగా పని యావత్తు పూర్తి చేయవలెను.
5. అదాయపుపన్ను క్లియరెన్సు సర్టిఫికెట్లు చూపగల కంట్రాక్టర్లుమాత్రమే యీ పనికి టెండరు వేయవచ్చును.
6 ఈ పని ఎం. డి ఎస్. ఎస్. అనుసరించి జరుగవలెను.

సం. తె. రామస్వామి,

మేనేజింగ్ ఇంజినీర్, పి. డబ్ల్యు డి., హెడ్‌క్వార్టర్స్ సర్కిల్, హైద్రాబాద్.

Edited Printed and Published by N Narotham Reddy M A for the Golkonda Publication Ltd at the Golkonda Press Hyderadad AP